**WANTED REPORTERS**

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..

కావలసిన జిల్లాలు

విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, మన్యం (పార్వతీపురం)

పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతుంది.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

విలేకరులు కావలెను (కాంటాక్ట్ ఇమీడియెట్లీ)

ఎం.వి.ఎస్.జి. తిలక్, ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్

e-mail id : journalist.tilak03@gmail.com
సంప్రదించాల్సిన నెంబరు : 94945 24365

# మనం

జనంకోసం అక్షర యజ్ఞం...

## ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాలు

మంగళవారం | 24 | మార్చి | 2026 | పేజీలు : 12






2వ పేజీలో

# ఏఎం - ఎన్ఎస్ స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి









2వ పేజీలో

## విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించిన కేంద్ర మంత్రులు హెచ్.డి. కుమారస్వామి, భూపతిరాజు శ్రీనివాస వర్మ

- స్టీల్ ప్లాంట్ పూర్వవైభవానికి కేంద్రం సహకారం: కేంద్ర మంత్రి కుమారస్వామి
- 2030 నాటికి 300 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యం.
- గత మూడు నెలలుగా లాభాల బాటలో విశాఖ ఉక్కు: కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ



2వ పేజీలో


## విశాఖ స్టీల్‌పై కీలక భేటీ

కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామితో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా



3వ పేజీలో

## ఫిర్యాదులు పరిష్కరించుటలో జాప్యం తగదు : ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి



2వ పేజీలో

## ఏసీబీకి చిక్కిన అవినీతి మింగిలం

80 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన అక్కయ్యపాలెం సచివాలయ ఉద్యోగి పైలా రాజేష్

# ఏఎం - ఎన్ఎస్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి




ఒకటి తరువాయి

పాయకరావుపేట, మార్చి 23 ( మనం న్యూస్ ) : ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ఇండియా ప్లాంట్ కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు.కేంద్ర మంత్రులు కుమార స్వామి, శ్రీనివాస వర్మ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు లోకేష్, టీజీ భరత్, అచ్చెన్నాయుడు, అనిత తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్సెలార్ మిట్టల్ ఎగ్జిక్యూటీవ్ ఛైర్మన్ లక్ష్మీ నారాయణ మిట్టల్, ఏ ఎం- ఎన్ ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్, నిప్పన్ స్టీల్ ఇండియా ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు. బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ పాల్గొన్నారు. శంకుస్థాపన కార్యక్రమం అనంతరం ఏ ఎం-ఎన్ ఎస్ మినియేచర్ నమూనా స్టీల్ ప్లాంట్ ను సీఎం, కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రులు తిలకించారు. ఉక్కు రంగంలో రాష్ట్రానికి అతి పెద్ద పెట్టుబడి - రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్న దిగ్గజ సంస్థ ఆర్సెలార్ మిట్టల్.ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం - లక్ష మందికి ఉద్యోగావకాశాలు కల్పించేలా స్టీల్ ప్లాంట్ నిర్మాణం.రెండు దశల్లో గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్న ఏఎం -ఎన్ ఎస్ ఇండియా. స్టీల్ ప్లాంటుకు అనుబంధంగా రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్ట్ నిర్మాణం.మరో 6 వేల మందికి ఉద్యోగావకాశాలు ఏ ఎం -ఎంఎస్ ఇండియా రాకతో పరిశ్రమల హబ్‌గా విశాఖ ఎకనమిక్ రీజియన్. జాతీయ, అంతర్జాతీయ ఉక్కు మార్కెట్‌లో భవిష్యత్‌లో కీలక పాత్ర పోషించనున్న ఏ ఎమ్ ఎన్ ఎస్ ఇండియా.స్టీల్ ప్లాంట్‌ను 16 నెంబరు జాతీయ రహదారితో తో కలిపేలా శరవేగంగా 4 లేన్ల రహదారి విస్తరణ పనులు. జరుగుతున్నాయి.

# ఫిర్యాదులు పరిష్కరించుటలో జాప్యం తగదు : ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి

ఒకటి తరువాయి

శ్రీకాకుళం , మార్చి 23 ( మనం న్యూస్ ) : పబ్లిక్ గ్రీవెన్స్‌లో స్వీకరించే ప్రజా ఫిర్యాదుల పట్ల ఎటువంటి జాప్యం లేకుండా, నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన విచారణ జరిపి, అర్జీదారులు సంతృప్తి పొందేలా పూర్తి స్థాయిలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, పోలీసు అధికారులకు ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ మొత్తం 55 మంది ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని, వాటిని సమగ్రంగా పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. స్వీకరించిన అర్జీలు మరియు వివరాలను జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేసి,చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.ప్రజా ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా వేగవంతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ గారు సూచించారు. ఈ క్రమంలో ఎస్పీ స్వయంగా అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.అలాగే,ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత కాలంలో జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని అధికారులను ఆదేశించారు.మొత్తం స్వీకరించిన ఫిర్యాదులు 55 కాగా, వాటిలో కుటుంబ సమస్యలు, మోసపూరిత కేసులు, ఆస్తి వివాదాలు, సివిల్ , సైబర్ , ఇతర అంశాలకు సంబంధించినవి ఉన్నాయి.

# విశాఖ స్టీల్‌పై కీలక భేటీ

ఒకటి తరువాయి

విశాఖపట్నం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) మార్చి 23 : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి , కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ సమక్షంలో నిర్వహించిన కీలక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్టీల్ ప్లాంట్ సీఎండీ, హెచ్ఓడీలు, డైరెక్టర్లు తదితర ఉన్నతాధికారులు పాల్గొని పునరుద్ధరణ చర్యలపై సమగ్రంగా చర్చించారు. సమావేశంలో తొలుత విశాఖ స్టీల్ పునరుద్ధరణ దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పల్లా శ్రీనివాసరావు అభినందించారు. ఆర్థిక ప్యాకేజీ అనంతరం ప్లాంట్ పరిస్థితి మెరుగుదల దిశగా సాగుతున్న నేపథ్యంలో, సంస్థపై ఉన్న ఆర్థిక భారం తగ్గడం, ఉత్పత్తి కార్యకలాపాలు క్రమంగా పుంజుకోవడం వంటి సానుకూల పరిణామాలకు కేంద్ర ఉక్కు మంత్రి హెచ్.డి. కుమారస్వామి కి కృతజ్ఞతలు తెలిపారు. విశాఖ స్టీల్ పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించిన మాజీ సీఎండీ శ్రీ అజిత్ కుమార్ సక్సేనా సేవలను పల్లా ప్రత్యేకంగా ప్రశంసించారు. అదే విధంగా సంస్థను లాభదాయక దిశగా తీసుకెళ్లేందుకు సమర్థవంతంగా పనిచేస్తున్న ప్రస్తుత యాజమాన్యం, అధికారుల కృషిని పల్లా అభినందించారు.ఈ సందర్భంగా



కేంద్ర ఉక్కు మంత్రి మాట్లాడుతూ, స్టీల్ ప్లాంట్‌ను ఆర్థికంగా మరింత బలోపేతం చేయాలంటే ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం అత్యవసరమని స్పష్టం చేశారు. ప్లాంట్ నిర్వహణ ఖర్చులను కట్టుదిట్టంగా నియంత్రిస్తూ, సామర్థ్యాన్ని పెంచే దిశగా అధికారులు సమగ్ర చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. సమర్థవంతమైన నిర్వహణతో ప్లాంట్‌ను స్థిర లాభాల దిశగా నడిపించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అదేవిధంగా పల్లా శ్రీనివాసరావు స్టీల్ ప్లాంట్‌కు సంబంధించిన స్థానిక సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు. ముఖ్యంగా నిర్వాసితుల సమస్యలు, ఆర్-కార్డు హోల్డర్లకు ఎదురవుతున్న ఆధార్ బ్లాకింగ్ సమస్యలు, అలాగే స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల పెండింగ్ జీతాల అంశాలపై దృష్టి సారించి, వీటికి తక్షణ పరిష్కారం చూపాలని కోరారు. ప్లాంట్ అభివృద్ధిలో కీలక భాగస్వాములైన ఉద్యోగులు, నిర్వాసితులకు న్యాయం చేయడం అవసరమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూవిశాఖ స్టీల్ ప్లాంట్‌కు దేశవ్యాప్తంగా ప్రత్యేకమైన బ్రాండ్ ఇమేజ్ ఉందని తెలిపారు. ఇక్కడ తయారయ్యే ఉక్కు అత్యుత్తమ నాణ్యతతో, దీర్ఘకాలిక మన్నికతో నిర్మాణ రంగంలో విశ్వసనీయతను సంపాదించిందని పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ఉత్పత్తులు నిర్మాణ రంగానికి బలమైన ఆధారంగా నిలుస్తున్నాయని, ఈ ప్రతిష్టను మరింత పెంచే దిశగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం, యాజమాన్యం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే విశాఖ స్టీల్‌ను మరింత బలోపేతం చేసి లాభదాయక సంస్థగా తీర్చిదిద్దవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించిన కేంద్ర మంత్రులు హెచ్.డి. కుమారస్వామి, భూపతిరాజు శ్రీనివాస వర్మ

ఒకటి తరువాయి

విశాఖపట్నం ( మనం న్యూస్ ) మార్చి 23 : కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ సోమ వారం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్‌లోని వివిధ విభాగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం ప్లాంట్ పురోగతిపై ఉన్నతాధికారులతో కలిసి వారు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మొదట పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులు ప్లాంట్‌లోని కోక్ ఓవెన్ యూనిట్‌ను సందర్శించి ఉత్పత్తి ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్లాంట్ పునరుద్ధరణ చర్యల్లో భాగంగా 27 జూన్ 2025న తిరిగి ప్రారంభించిన బ్లాస్ట్ ఫర్నేస్-3 (దీబీ-3) కార్యకలాపాలను నిశితంగా పరిశీలించారు. ప్లాంట్ పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యాన్ని పునరుద్ధరించడంలో ఈ విభాగం పోషిస్తున్న కీలక పాత్రను అధికారులు మంత్రులకు వివరించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్లాంట్ నూతన సీఎండీ (జవీణ) మనీష్ రాజ్ గుప్తా మంత్రులకు స్వాగతం పలికారు. ప్లాంట్ యొక్క ప్రస్తుత ఉత్పత్తి స్థితిగతులు, సాధిస్తున్న పురోగతి మరియు భవిష్యత్తు లక్ష్యాల గురించి ఆయన సమగ్రమైన ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కుమారస్వామి మాట్లాడుతూ, విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. ప్లాంట్‌ను మరింత పటిష్టం చేసేందుకు అవసరమైన చర్యలను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచిం




చారు. కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్లాంట్ చరిత్రలో 20 నెలల వ్యవధిలో కేంద్ర ఉక్కుశాఖ మంత్రి రెండు సార్లు సందర్శించటం ఇదే తొలిసారి అన్నారు. నష్టాల ఊబిలో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడమే కాకుండా, దానికి ఇస్తున్న ప్రత్యేక ప్రాధాన్యతకు ఈ పర్యటనలే నిదర్శనం అన్నారు. గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ విజన్, సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు హెచ్.డి. కుమారస్వామి, శ్రీమతి నిర్మలా సీతారామన్ సహకారంతో కేంద్రం అందించిన ప్యాకేజీ ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయి అని గత మూడు నెలలుగా స్టీల్ ప్లాంట్ లాభాల బాటలో పయనించడం శుభపరిణామం అన్నారు. ప్రధాని మోదీ 2030 నాటికి దేశంలో ఉక్కు ఉత్పత్తి సామర్థ్యాన్ని 300 మిలియన్ టన్నుల (మీ) కు పెంచాలని లక్ష్యంగా నిర్దేశించాలన్నారు. ఈ లక్ష్య సాధనలో విశాఖ ఉక్కు పాత్ర కీలకం అని రాబోయే రోజుల్లో ప్లాంట్‌ను మరింత లాభాల్లోకి తీసుకురావాల్సిన బాధ్యత అధికారులు, కార్మికులపై ఉందని ఆయన పేర్కొన్నారు. ?కార్మికుల సంక్షేమానికి సంబంధించి తగిన చర్యలు తీసుకుంటామని ప్లాంట్‌ను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రులు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఎంపీ మతికుమల్లి శ్రీ భరత్, బిజెపి జిల్లా అధ్యక్షులు పరశురామరాజు గారు,ప్లాంట్ ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాడుదాం




**అరకులోయ, మార్చి 23 ( మనం న్యూస్ ) :** స్వతంత్ర సమరయోధుడు బ్రిటిష్ సామ్రాజ్యవాద దేశాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్ మహమ్మారిని డ్రగ్స్ కి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని మదకద్రవ్యాలకి దూరంగా ఉండాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు సోమవారం అరకు మండల కేంద్రంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా పిలుపునిచ్చారు. ఆయనకు పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ యువతను బానిసలాగ చేసే డ్రగ్స్ వ్యతిరేకంగా పోరాడాలని డ్రగ్స్ గంజాయి వ్యాపారస్తులు గుండాలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. గంజాయికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున యువతను సమీకరించి పెంచలయ్య పెద్ద ఎత్తున ఉద్యమించడని తెలిపారు. గంజాయి వ్యతిరేకంగా యువతను చైతన్యం చేయాలనీ అరికట్టాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి అరికట్టలనీ ప్రకటనకే పరిమితువు తున్నారని అన్నారు. భగత్ సింగ్ సామ్రాజ్యవాదం వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాడని అన్నారు. అతి చిన్న వయసులో దేశభక్తిని చాటుతూ చిరునవ్వుతో ఉరికంభం ఎక్కడ జరిగిందని అన్నారు. యుద్దాల వలన అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్రంగా దెబ్బతింటుందని ఫలితంగా ధరలు పెరిగిపోయి హార్దిక మంద్యం ఏర్పడుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ వ్యతిరేకంగా సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దాడి రాజు, రాంబాబు, వంతల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన అవినీతి మింగిలం

### ఒకటి తరువాయి

**విశాఖపట్నం , మార్చి 23 ( మనం న్యూస్ ) :** విశాఖ లో అక్కయ్యపాలెం సచివాలయం 125 లలితా నగర్ సచివాయం లో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 80వేలు లంచం తీసుకుంటూ ఉండగా వార్డు ఎడ్యుకేషన్ కం డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ పైలా రాజేష్ ను సచివాలయం లో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. లలితా నగర్ లో నివాసం ఉంటున్న ద్వారాపురెడ్డి గంగ రాజ్యం అతని కుమారుడు గణేష్ కి రాసిన స్థిరాస్తి సెటిల్ మెంట్ డీడ్ ప్రాసెస్ చేయడానికి 90వేలు లంచం డిమాండ్ చేయగా 80వేలకు ఒప్పందం కుదిరింది. లంచం ఇవ్వడం ఇష్టం లేని గణేష్ ఏసీబీ అధికారులను ఆశ్రయిం చారు. దీనితో రాజేష్‌ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని, కోర్ట్ లో హాజరు పరచనున్నారు. ఈ దాడుల్లో డి ఎస్ పి లు రమణ మూర్తి, హర్షిత, సిఐలు శ్రీనివాస్, వెంకట రావు సిబ్బంది పాల్గొన్నారు. 1064 టోల్ ఫ్రీ ద్వారా ఏసీబీ నీ సంప్రదించవచ్చు అని అధికారులు తెలిపారు.

## ఘనంగా హనుమాన్ ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**ఆనందపురం, మార్చి 23 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలంలోని నేలతేరు గ్రామంలో శ్రీ హనుమాన్ స్వామి ఆలయ 17వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడుతూ, భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు నిండిపోయాయి. ప్రత్యేక పూజలు, హోమాలు, ధార్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వైకాపా భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో కలిసి ఉత్సవాల్లో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బంక సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించగా, ఆనందపురం ఎంపీపీ ప్రతినిధి మజ్జి వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యం, పాండ్రంకి అప్పారావు , రౌతు వెంకటరావు, పిన్నింటి అప్పల కృష్ణ, షిణగం దాము, శ్రీనివాస సూపర్ మార్కెట్ అధినేత బంక శ్రీనివాస్, చిన్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా అన్నదానం, భక్తి గీతాలు, ప్రత్యేక హారతులు నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తూ, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

## ఎండాకాలంలోనూ వీడని మంచు...

## చింతపల్లి మన్యంలోఇంకా కొనసాగుతున్న శీతాకాలం ఛాయలు

**చింతపల్లి , మార్చి 23 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మన్యంలో ఎండాకాలం ప్రారంభమైనప్పటికీ శీతాకాల ప్రభావం ఇంకా కొనసాగుతుండటం స్థానికులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. సాధారణంగా ఈ కాలంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరగాల్సి ఉండగా, ఇక్కడ మాత్రం ఉదయం మరియు రాత్రి వేళల్లో చలి తగ్గడం లేదు. ముఖ్యంగా ఉదయం సమయంలో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో పరిసరాలు పూర్తిగా మసకబారుతున్నాయి. పొగమంచు తీవ్రత కారణంగా రహదారులపై దూరం స్పష్టంగా కనిపించక వాహనదారులు లైట్లు వేసుకుని నెమ్మదిగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొన్నిచోట్ల విజిబిలిటీ తగ్గిపోవడంతో ప్రమాదాల అవకాశాలు



కూడా పెరుగుతున్నాయి. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, పని నిమిత్తం బయటకు వెళ్లే కార్మికులు మరియు రైతులు కూడా ఈ పరిస్థితుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మధ్యాహ్న సమయంలో ఎండ తీవ్రత పెరిగి వేడి అనిపిస్తున్నప్పటికీ, సాయంత్రం నుంచి మళ్లీ చలి వాతావరణం ప్రారంభమవుతోంది. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు మరింతగా పడిపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వాతావరణంలో ఈ అసాధారణ మార్పుల నేపథ్యంలో ప్రజలు ఆరోగ్య పరిరక్షణపై దృష్టి పెట్టాలని, అధికారులు సూచిస్తున్నారు.

## సొంట్యం లో భారీ అన్న సమారాధన



**ఆనందపురం, మార్చి 23 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలంలోని సొంట్యం లో గల శ్రీ భూలోక మాత అమ్మవారి నాలుగవ వార్షికోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి యువ నాయకురాలు నాగోతి నాగమణి, వేములవలస పంచాయతీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ హాజరై ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం జరిగిన భారీ అన్న సమారాధనలో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు నాగోతి భాస్కరరావు, నాగిశెట్టి సురేంద్ర, గణేష్ లు తమ వంతు సహాయ సహకారాలు అందించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతిపై కేసు నమోదు

### - అతివేగంతోనే ప్రమాదాలు - నిబంధనలు పాటించకుంటే చర్యలు :ఎస్ఐ సురేష్



**గూడెంకొత్తవీధి , మార్చి 23 ( మనం న్యూస్ ) :** మండలంలోని రింతాడ జాతీయ రహదారిపై తోట మామిడివీధి వద్ద జరిగిన దారుణ రోడ్డు ప్రమాదంలో మూడేళ్ల బాలుడు మృతి చెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయాన్ని ఎస్ఐ సురేష్ వెల్లడించారు. ఆదివారం విద్యుత్ శాఖకు చెందిన ఓ ఉద్యోగి కారు నడుపుతూ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని, అనంతరం సమీపంలోని ఇంటిపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో అక్కడే ఉన్న లోకేష్ అనే మూడేళ్ల బాలుడు తీవ్రంగా గాయపడి ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రమాదానికి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. వాహనదారులు అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌ను నివారించాలని, రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఇటువంటి నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణమవుతోందన్నారు. నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# అరుదైన ఘనత..అది మోదీ కే సాధ్యం



- ఉప్పాడ అప్పారావు ప్రశంసలు

**ఆనందపురం, మార్చి 23 ( మనం న్యూస్ ) :** దేశ ప్రధానిగా సుదీర్ఘకాలంగా 8,931 రోజుల పాటు నిరంతర పాలన నిర్వహించి అరుదైన రికార్డు సృష్టించిన నరేంద్ర మోదీ కి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించిన ఈ ఘనత దేశ నాయకత్వ సామర్థ్యానికి ప్రతీకగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశాభివృద్ధి పట్ల మోదీ కి ఉన్న అచంచల నిబద్ధత, దూరదృష్టి, కృషి ఈ విజయానికి మూలకారణాలని తెలిపారు. ప్రజల సంక్షేమాన్ని కేంద్రంగా పెట్టుకుని తీసుకుంటున్న నిర్ణయాలు దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తున్నాయని కొనియాడారు.మోదీ నాయకత్వంలో అనేక ప్రజాకల్పన పథకాలు అమలవుతూ సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ముద్ర రుణ పథకం ద్వారా చిన్న వ్యాపారులకు ఆర్థిక సహాయం అందుతోందని, జనధన్ ఖాతాల ద్వారా బ్యాంకింగ్ సదుపాయాలు విస్తరించాయని, ఉజ్వల పథకం ద్వారా గృహిణులకు వంట గ్యాస్ సౌకర్యం కల్పించారని, స్వచ్ఛ భారత్ కార్యక్రమంతో పరిశుభ్రతపై అవగాహన పెరిగిందని వివరించారు.అదేవిధంగా రైతులకు ఆర్థిక భరోసా, గృహ నిర్మాణ పథకాలు, ఆరోగ్య భీమా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలవుతూ ప్రజలకు మేలు చేకూరుస్తున్నాయని పేర్కొన్నారు.మోదీ నాయకత్వంలో దేశం అంతర్జాతీయ వేదికలపై తన ప్రతిష్ఠను మరింత బలపరుచుకుంటూ, ప్రపంచ దేశాల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతోందని తెలిపారు. దేశ కీర్తి ప్రతిష్ఠలు విశ్వవ్యాప్తంగా విస్తరించాలని ఆకాంక్షించారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి పథంలో దేశాన్ని ముందుకు నడిపిస్తున్న మోదీ సేవలు చిరస్మరణీయమని అన్నారు. భవిష్యత్తులో కూడా దేశానికి మరింత గొప్ప సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అభినందనలు తెలియజేస్తూ మోదీ నాయకత్వాన్ని ప్రశంసించారు.

# క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలోనే గుర్తిస్తే నివారణ సులభతరం



- గ్లోబల్ హెల్త్ కమ్యూనిటీ హెల్త్ మేనేజర్ శ్రీనివాస్

**చోడవరం, మార్చి 23 ( మనం న్యూస్ ) :** మార్చి 23, క్యాన్సర్ వ్యాధి ని మొదటి దశలోనే గుర్తిస్తే నివారణ సులభమని గ్లోబల్ క్యాన్సర్ ఆసుపత్రి మేనేజర్ శ్రీనివాస్ తెలియజేశారు. ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం ( ఆర్.ఎం.పి) ఆధ్వర్యంలో స్థానిక ప్రేమ సమాజం లో సోమవారం జరిపిన వైద్య విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న గ్లోబల్ క్యాన్సర్ ఆసుపత్రి మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గమనిస్తే నివారించవచ్చును అన్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు క్యాన్సర్ అవగాహన సదస్సు లు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మమ్ముల తిరుపతిరావు, కారుణ్య క్యాన్సర్ ఫౌండేషన్ సెక్రటరీ కోన ప్రకాష్, అనకాపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, అలక రాజు, వీరభద్రరావు, ఏ.కె. మలాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి లో ఘనంగా ప్రపంచ కవితా దినోత్సవం



**భీమునిపట్నం, మార్చి 23 ( మనం న్యూస్ ) :** భీమునిపట్నం కళా సాహితీ ఆధ్వర్యంలో సోమవారం అవంతి సమావేశ మందిరం లో జరిగిన కవి సమ్మేళనం పలువుర్ని ఆకట్టుకుంది. ఈ సమావేశానికి సంస్థ అధ్యక్షులు పి. రాజేంద్ర ప్రసాద్ వర్మ అధ్యక్షత వహించారు. సంధాన కర్త గా కవి బులుసు వెంకటేశ్వర్లు, ముఖ్య అతిథి గా ప్రవచన కర్త రామకృష్ణ నంద విచ్చేసారు. బి. చెన్నయ్య శెట్టి, కంటుభుక్త రామా నాయుడు అతథులు గా విచ్చేసి కవులను సత్కరించారు. మూడు గంటల పాటు జరిగిన ఈ సమ్మేళనం లో ఉత్తరాంధ్ర జిల్లాలకి చెందిన 17మంది కవితా గానం చేశారు. కె. ప్రేమానంద రావు, కొండా శంకర్ రావు, పెద్దాడ సత్య ప్రసాద్, పి.నిర్మల రాజు, వెంకటేశ్వర దాసు, మురళీ వర్మ, లంక వెంకట స్వామి, బండి సత్య నారాయణ, గౌతమేశ్వర్ రావు, మెరుగు బాబూరావ్, జీ.వి. అప్పారావు, డా. రమేష్ బాబు, ఎస్.శివ ప్రసాద్, డీ. యస్. కుమార్, ఎ.నర్సింగ్ రావు, వి.వెంకట రావు తదితరులు కవితలు చదివి వినిపించారు. వీరికి పుస్తకాలు బాహూకరించారు. ఈ కార్యక్రమానికి వై. హరి స్వాగతం పలికగా, పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, వైలపల్లి లక్ష్మణ్ రావు, టీ. భీమారావు, బొని సంజీవ రావు తదితరులు మాట్లాడారు. చివరగా అల్లివల్లి అప్పారావు వందన సమర్పణ చేశారు.

# దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు



**ఆనందపురం, మార్చి 23 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ ప్రముఖ సంఘసంస్కర్త చెట్టు బలిజ సంఘం వ్యవస్థాపకుడు పితామహుడు 19వ శతాబ్దంలో అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి సామాజిక ఐక్యత కోసం కృషి చేసినటువంటి దొమ్మేటి వెంకటరెడ్డి 173 వ జయంతి వేడుకలను ఆనందపురం గ్రామం 24 కాలనీలో బ్రహ్మాండంగా జరిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భీమిలి ఏఎంసి డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి మాట్లాడుతూ దొమ్మేటి వెంకటరెడ్డి గీత ఉప కులాలైన చెట్టుబలిజ సంఘాన్ని స్థాపించి ఆ కులానికి విశేషమైనటువంటి కృషి చేశారన్నారు. 19వ శతాబ్దంలో అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి సామాజిక ఐక్యత కోసం కృషి చేసిన మహనీయుడని ఆయన జయంతిని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయన జయంతిని అధికారికంగా జరుపుకోవడానికి జీవో విడుదల చేసినందుకు ఆంధ్రప్రదేశ్లో ఉన్నటువంటి గీత ఉప కులాల కుల సంఘాల తరఫున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా జైయాత యువసేన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ముదసల శ్రీను , పీతల పైడమ్మ 24 కాలనీ యూత్ పాల్గొన్నారు.

# నీటి సంరక్షణ, వినియోగంపై అవగాహన



**తగరపువలస,, మార్చి 23 ( మనం న్యూస్ ) :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సోమవారం ప్రపంచ జల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. పి.శ్రీవాణి మాట్లాడుతూ నీటి సంరక్షణ మరియు సుస్థిరమైన వినియోగంపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. నీరు మన జీవనాధారం అని దాన్ని జాగ్రత్తగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ . సీతారత్నం విద్యార్థులను ఉద్దేశించి వర్షపునీటి సంరక్షణ, నీటి వృథా నివారణ, నీటి కాలుష్య నియంత్రణ వంటి అంశాలను ప్రత్యేకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పోస్టర్ ప్రదర్శనలు చేసారు. ప్రపంచవ్యాప్తంగా నీటి సమస్యలు మరియు వాటి పరిష్కారాల్లో యువత పాత్ర గురించి చర్చించారు. చివరిగా అందరూ కలిసి నీటిని ఆదా చేయాలనీ భవిష్యత్తు తరాలకు నీటి వనరులను కాపాడాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్. స్వర్ణలత, సీతం నాయుడు, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనే అంతిమ లక్ష్యం....

- చోడవరం సి.హెచ్.సి. అధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం



**చోడవరం , మార్చి 23 ( మనం న్యూస్ ) :**చోడవరం సి. హెచ్.సి. టి.బి. యూనిట్ అధ్వర్యంలో సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం ర్యాలీ ను స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు జండా ఊపి ప్రారంభించారు. 2030 నాటికి క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, కలెక్టర్ ఆదేశాలు మేరకు స్థానిక ఉషోదయ కళాశాల విద్యార్థులతో క్షయ వ్యాధి నిర్మూలనకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు కమిటీ సభ్యులు ఈశ్వరరావు, టీబీ యూనిట్ ఐ.సి.టి సి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహం కేసులో నిందితుడికి 20సం.కఠిన కారాగార శిక్ష, జరిమాన : ఎస్పీ ఎ.ఆర్.దామోధర్

**విజయనగరం , మార్చి 23 ( మనం న్యూస్ ) :** విజయనగరం జిల్లా మహిళా పోలీసు స్టేషనులో 2025 జనవరిలో నమోదైన పోక్సో మరియు బాల్య వివాహం కేసులో నిందితుడు (ఎ-1) విజయనగరం పట్టణం రెల్లి వీధికి చెందిన పి.ప్రేమ్ కుమార్ (22) అనే వ్యక్తికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 10,000/-లు జరిమానా, నిందితులు ఎ -2, ఎ -3, ఎ -6, ఎ -7, ఎ -8, ఎ -9 లకు 1 సంవత్సరం కఠిన కారాగార శిక్ష, రూ.5,000/-లు జరిమానా విధిస్తూ విజయనగరం పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కే.నాగమణి తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. ఈ కేసులో బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షల మంజూరు చేస్తూ పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి తీర్పును వెల్లడించారన్నారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం పట్టణంకు చెందిన 9వ తరగతి చదువుతున్న ఒక మైనరు బాలికను నిందితుడు (ఎ-1) పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి చీపురుపల్లి మరియు రాయగడ తీసుకుకొని వెళ్లి ఆ బాలికను శారీరకంగా అనుభవించి తిరిగి విజయనగరం తీసుకొని వచ్చాడన్నారు. అనంతరం విషయం తెలుసుకున్న నిందితుడి తల్లితండ్రులు ఆ మైనరు బాలికతో ఒక చర్చిలో పెళ్లి చేసారు. పెళ్లి అనంతరం ఆ బాలిక తన సంసార జీవితం భర్తతో గడుపుతుండగా, కొన్ని రోజులు తరవాత భర్త అన్నదమ్ములు ఆ బాలికను అసభ్యంగా తాకడం స్నానం చేస్తుండగా చూడడం చేస్తూ ఆమెను మానసికంగా హింసించేవాళ్ళు. ఈ విషయం అత్తమామలకు చెప్పగా వాళ్ళు కూడా వాళ్ళనే వెనకేసుకొని వచ్చేవాల్లన్నారు. కొన్ని రోజులకు ఆ బాలిక గర్భవతి అవ్వగా, కొంతకాలం తరువాత అత్తమామలు ఆ బాలికను అమ్మగారి ఇంటినుండి కట్నం తెమ్మని వేధిస్తూ, ఆమె కడుపు మీద తన్నగా, నొప్పితో బాధపడుతుండగా ఆమెను తల్లి తండ్రులు ఆసుపత్రిలో జాయిన్ చేసారు. ఈ విషయమై ఆ బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహిళా పోలీసు స్టేషన్ లో ఎస్ఐ బి.రేవతి పోక్సో కేసు నమోదు చేసారు. అనంతరం అప్పటి విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేపట్టి, ముద్దాయిలను అరెస్ట్ చేసి, నిందితులపై న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. ఈ కేసులో ప్రాసిక్యూషను త్వరితగతిన పూర్తి చేసేటట్లు పోలీసు జ్యుడిషియల్ అధికారులు చర్యలు చేపట్టారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. ఈ




కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసుల తరుపున ఫోక్సో కోర్టు ఇన్చార్జ పబ్లిక్ ప్రాసిక్యూటరు ఎస్.రామమూర్తి నాయుడు వాదనలు వినిపించారు.

ఈ కేసులో క్రియాశీల కంగా పని చేసి, నిందితుడిని శిక్షించబడే విధంగా సమర్ధవంతంగా పని చేసిన అప్పటి విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాస రావు, సి.ఎం.ఎస్. హెచ్సి సిహెచ్.రామకృష్ణ, కోర్టు కానిస్టేబులు జి.సురపు నాయుడు, స్పెషల్ పిపి ఎస్.రామమూర్తి నాయుడులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

# సేవా కార్యక్రమాలతో సిరి సహస్ర - ప్రదీప్ నాయుడు వివాహ వార్షికోత్సవం

- ప్రశాంతి పట్నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు
- అనాదాశ్రమంలో అల్పాహార పంపిణీ, కేక్ కటింగ్



**తగరపువలస, మార్చి 23 ( మనం న్యూస్ ):** భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె సిరి సహస్ర, భోగాపురం మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ద్వితీయ కుమారుడు ప్రదీప్ నాయుడు ల వివాహ వార్షికోత్సవ వేడుకలు నియోజకవర్గం వైకాపా మహిళా అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగాయి. తగరపువలస లోని స్థానిక శివాలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య దంపతుల గోత్ర నామాలతో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. దంపతులు ఇరువురు నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు చేసినట్లు ప్రశాంతి పట్నాయక్ తెలిపారు. అనంతరం శాంతమ్మ మెమోరియల్ అనాథ ఆశ్రమంలో పిల్లల మధ్య కేక్ కట్ చేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పిల్లలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. అనాథ పిల్లల చిరునవ్వుల మధ్య ఈ వేడుక నిర్వహించడం సంతృప్తినిచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రశాంతి పట్నాయక్ మాట్లాడుతూ.. 'చిన్న శ్రీను సోల్జర్స్' ఫౌండేషన్ అధ్యక్షురాలు సిరి సహస్ర రాజకీయాల్లోనూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తన రాజకీయ ప్రయాణం ఎప్పటికీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అడుగుజాడల్లోనే కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ సీనియర్ నాయకులు జీరు వెంకటరెడ్డి, వైసిపి పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ ఉపాధ్యక్షురాలు ముదుండి రాజేశ్వరి, విశాఖ జిల్లా వైసిపి పార్టీ అదికార ప్రతినిధి బింగి హరి కిరణ్ రెడ్డి, విశాఖ జిల్లా వైసిపి పార్టీ యస్సి సెల్ ప్రధాన కార్యదర్శి భాగం స్వాతి సుధాకర్, 6వ వార్డు మహిళా అద్యక్షురాలు వరలక్ష్మి, తెడ్లాపు అప్పలరాజు, 2వ వార్డు యస్సి సెల్ మహిళా నాయకురాలు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బీటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ త్రినాధ్



**మంచంగి పుట్టు , మార్చి 23 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం పంచాయితీ,సంగంవలస పీఎం జన్ మన్ తారు (బిటి)రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ కొర్రా త్రినాధ్, సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొర్రా త్రినాధ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రోడ్డు లేక అత్యవసర సమయంలో,నిత్యావసర సరుకులు తీసుకోరావాలన్న చాలా ఇబ్బందులు పడేవారని,కొత్త తారు రోడ్డు వేయడంతో ఆ సమస్య తీరిందని,ఈ రోడ్డు సమస్య పరిష్కారం చేయాలని అనేక సార్లు అధికారులకు,ప్రజా ప్రతినిధులకు వినతి పత్రం అందజేయడం జరిగింది,అనేక పోరాటాలు చేయడం జరిగింది,దానికి స్పందించిన ప్రభుత్వం పీఎం జన్ మన్ ద్వారా నిధులు మంజూరు చేసిందని,నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణం కోసం సహకరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు,ప్రజా ప్రతినిధులకు,అధికారులకు ధన్యవాదములు తెలుపుతున్నాం,ఇందులో ఎంపీటీసీ వి.సాధురాం,ఉప సర్పంచ్ ఎ.సత్యం,వార్డు సభ్యులు ఎ.అనంతరం,పిసా సభ్యులు వి.నీలకంఠం,వి. సై బో,మహేష్,రమేష్,పి.ఆర్ సిబ్బందిరమేష్,వి.రాజు ,గ్రామస్థులు నాగేష్,శుక్ర,సోను పాల్గొన్నారు,

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కులను అందజేసిన జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్

**మార్చి 23 ( మనం న్యూస్ ) :** జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన పార్వతీపురం మన్యం జిల్లా, వీరఘట్టం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ పి.రవి,ాజ- 602 గారి కుటుంబానికి జిల్లా కోపరేట్ క్రెడిట్ సొసైటీ పరంగా మంజూరు కాబడిన 1,64,000/- రూపాయలు చెక్కులను అతని సతీమణి అయిన లలిత గారికి, మార్చి 23న జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ గారి చేతులమీదుగా అందజేశారు. ఎస్పీ గారు మాట్లాడుతూ అధైర్య పడవద్దని మీ వెనుక పోలీస్ శాఖ ఉందని, ఏ సమస్య ఉన్నా నేరుగా వచ్చి ధైర్యంగా తెలియజేయవచ్చని, శాఖాపరంగా ఉన్న ప్రయోజనాలు ఏమేమి అందాయి అని అడిగి తెలుసుకొని,ఇంకా రావలసి ఉన్న ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చూస్తామని తెలిపారు.అలాగే కారుణ్య నియామకం కింద ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలని



సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటుగా ఏఆర్ ఆర్ఐ లు నాయుడు,రాంబాబు పాల్గొన్నారు .

# రైతన్న మీకోసం ఆధునిక వ్యవసాయానికి దిశానిర్దేశం

## - మండల వ్యవసాయ శాఖ అధికారి గిరిబాబు



**గూడెంకొత్తవీధి , మార్చి 23 ( మనం న్యూస్ ) :** మండలకేంద్రంలో నిర్వహించిన "రైతన్న మీకోసం" కార్యక్రమం రైతులకు కొత్త దిశానిర్దేశం చేస్తూ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ఆధునిక వ్యవసాయ విధానాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి దాసరి గిరిబాబు మాట్లాడుతూ "స్వర్ణాంధ్ర 2047" లక్ష్యంగా వ్యవసాయ రంగాన్ని ఆధునికీకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల ఎంపిక, అగ్రిటెక్ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా తుంపర్ల (డ్రిప్) సేద్యానికి 100 శాతం రాయితీపై పరికరాలు అందిస్తున్నామని, ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకుంటే దిగుబడులు, ఆదాయం రెండూ పెరుగుతాయని వివరించారు. వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు అవసరమైన ప్రతి సహాయం అందించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం రైతుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపగా, వ్యవసాయ రంగంలో మార్పుకు దోహదపడుతుందని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ కార్యక్రమంలోపాక్స్ డైరెక్టర్ నూకరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.వి.ఎస్ ప్రసాద్, రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సీతారాం నిజాయితీకి సత్కారం

## విజయనగరం 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు



**విజయనగరం, మార్చి 23 ( మనం న్యూస్ ) :** విజయనగరం పట్టణం గుమ్చి జంక్షన్ వద్ద ఈనెల 22 మధ్యాహ్నం సుమారు 1 గంట సమయంలో విజయనగరం డిఫెన్స్ మరియు పోలీస్ అకాడమీకి చెందిన సీతారాం అనే ఒక విదార్థికి 2 తులాల బంగారు బ్రాస్లెట్ దొరికిందని, దొరికిన వెంటనే అతనికి శిక్షణ ఇస్తున్న డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ డి.అనిల్ కుమార్ కి ఫోన్ చేయగా ఆయన వెంటనే దానిని విజయనగరం 2వ పట్టణ పోలీస్ స్టేషన్ లో అప్పగించరన్నారు. ఈ సందర్భంగా విజయనగరం 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో ఇలాంటి నిజాయితీ ఉన్న యువత ఉండటం ఎంతో సంతోషకరమని, ఒక విద్యార్థి చూపిన నిజాయితీకి జిల్లా పోలీసుశాఖ తరుపున అభినందనలు తెలిపారు. నిజాయితీ, విలువలతో కూడిన వ్యక్తి గా ఎలాంటి ఆలస్యం లేకుండా సీతారాం మరియు అతని కోచ్ అనిల్ కుమార్ లు విజయనగరం 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో ఆ బంగారు బ్రాస్లెట్ ని అప్పగించడం అభినందనీయమని తెలిపారు. బంగారు బ్రాస్లెట్ పోగొట్టుకున్న వ్యక్తిని కనిపెట్టి, విదార్ది సీతారాం, అతని కోచ్ అనిల్ కుమార్ల సమక్షంలో 2వ పట్టణ పోలీసులు అప్పగించడం జరిగిందన్నారు. విద్యార్థి చేసిన ఈ మంచి పని ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. దొరికిన వస్తువులను దాచుకోకుండా పోలీసులకు అప్పగించడం ద్వారా నిజమైన పౌర బాధ్యతను చూపినట్లు అవుతుందని పేర్కొన్నారు. అనంతరం రోడ్డుపై దొరికిన రెండు తులాల బంగారు గొలుసును ఎలాంటి స్వార్థం లేకుండా పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి అప్పగించినందుకు విద్యార్థిని మరియు అతని కోచును విజయనగరం 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు శాలువాతో సన్మానించారు. ప్రజలకు పోలీసు వారు సూచిస్తూ, ఎక్కడైనా విలువైన వస్తువులు దొరికితే వాటిని వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు అప్పగి ంచాలని కోరారు. ఇలా చేయడం ద్వారా అసలు యజమానికి వాటిని తిరిగి అందజేయడానికి పోలీసులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ప్రమీల, కనకరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెదవలస పాఠశాలకు హాస్టల్ వసతి కల్పించాలంటూ ఎమ్మెల్యేకు వినతి



**గూడెంకొత్తవీధి , మార్చి 23 ( మనం న్యూస్ ) :** మండలంలో పెదవలస గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు హాస్టల్ వసతి కల్పించాలని కోరుతూ స్థానిక వైసీపీ నాయకులు పాడేరు నియోజకవర్గ శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజుని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1984లో స్థాపించబడిన ఈ పాఠశాలలో గతంలో హాస్టల్ సౌకర్యం ఉండటంతో సుమారు 650 మంది విద్యార్థులు చదువుకునేవారని తెలిపారు. ప్రస్తుతం హాస్టల్ సౌకర్యం లేకపోవడం సమీపంలో జీటిడబ్ల్యూఏ బాయ్స్ హాస్టల్ ఏర్పాటుతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గి 123 మందికి చేరిందని పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్య పెరగడానికి, గ్రామీణ విద్యాభివృద్ధికి హాస్టల్ వసతి అత్యవసరమని తెలియజేస్తూ, శాసనసభ్యులు చొరవ తీసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ బోయిన కుమారి, జీకేవీధి వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్,వైస్ ఎంపీపీ లోత దేముడు, క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు వసపరి తిమోతి, ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ, వాణిజ్య విభాగ అధ్యక్షులు వనపల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి 11 గంటల తర్వాత టిఫిన్, స్ట్రీట్ ఫుడ్ దుకాణాలకు అనుమతి లేదు

**శ్రీకాకుళం, మార్చి 23 ( మనం న్యూస్ ) :** జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం దృష్ట్యా,రాత్రి వేళల్లో అనవసర గుంపులు, అశాంతి పరిస్థితులు మరియు నేరాలకు దారితీసే అవకాశాలను నివారించేందుకు ధాబాల నిర్వహణపై శ్రీకాకుళం టౌన్ డీఎస్పీ సి.హెచ్ వివేకానంద సోమవారం ఒక ప్రకటన జారీ చేశారు. శ్రీకాకుళం సబ్ డివిజన్ పరిధిలోని అన్ని ధాబాల యజమానులు ప్రతిరోజూ రాత్రి 11:00 గంటల లోపు తమ ధాబాలను తప్పనిసరిగా మూసివేయాలి. అనుమతి లేకుండా రాత్రి ఆలస్యంగా ధాబాలను నిర్వహించడం, కస్టమర్లను అనుమతించడం చట్టపరమైన చర్యలకు గురికావచ్చు. రాత్రి 11 గంటల తర్వాత టిఫిన్ సెంటర్లు, స్ట్రీట్ ఫుడ్ దుకాణాలు తెరిచి ఉంచరాదని,ప్రతిరోజు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా, రాత్రి 11 గంటల తర్వాత ఎటువంటి అత్యవసర కారణం లేకుండా ప్రజలు అనవసరంగా సంచరించరాదనీ. రాత్రి వేళల్లో సినిమాలకు వెళ్లిన వ్యక్తులు తిరుగు ప్రయాణంలో సినిమా టికెట్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాలనీ. ధాబాల వద్ద మద్యం విక్రయాలు, సేవించడం, మాదక ద్రవ్యాల వినియోగం, అనవసర గుంపులు చేరడం, శబ్ద కాలుష్యం సృష్టించడం వంటి కార్యకలాపాలను కఠినంగా నిషేధించడమైనది. ధాబాల యజమానులు తమ ప్రాంగణంలో ఇలాంటి అక్రమ చర్యలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అదేవిధంగా,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి,సిబ్బంది వివరాలను నమోదు చేయాలన్నారు.

# కేజీబీవీ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం - బాలికలకు సువర్ణావకాశం

**గూడెంకొత్తవీధి , మార్చి 23 ( మనం న్యూస్ ) :** మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ)లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారి నాగలక్ష్మి తెలిపారు. సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ఈ ప్రవేశ ప్రక్రియ చేపట్టినట్లు వెల్లడించారు. సోమవారం ఆమె మాట్లాడుతూ 6వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం తో పాటు 7, 8 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ఆసక్తి గల విద్యార్థినులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఏప్రిల్ 1 వరకు దరఖాస్తులకు గడువు ఉన్నట్లు వివరించారు. ఏప్రిల్ 13 నుండి 17 వరకు సంబంధిత కేజీబీవీ పాఠశాలల్లో ధ్రువపత్రాల పరిశీలన జరిపి, అర్హులైన విద్యార్థినులకు సీట్లు కేటాయిస్తారని తెలిపారు. మధ్యలో చదువు మానేసి మళ్లీ విద్యను కొనసాగించాలనుకునే బాలికలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. పేద, వెనుకబడిన వర్గాల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని ఆమె సూచించారు.

## ఘనంగా స్వాతంత్ర్య సమరయోధుడు దొమ్మేటి జయంతి వేడుకలు అదనపు ఎస్పీ పి.సౌమ్యలత



**విజయనగరం , మార్చి 23 ( మనం న్యూస్ ):** జిల్లా పోలీసు కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఆదేశాల మేరకు జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ముఖ్య అతిథిగా హాజరై, దొమ్మేటి వెంకటరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి, పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత మాట్లాడుతూ – దొమ్మేటి వెంకటరెడ్డి భారత స్వాతంత్ర్య సమరంలో విశేష సేవలు అందించిన మహనీయులలో ఒకరని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన వారి త్యాగం, ధైర్యం మరియు దేశభక్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. దొమ్మేటి వెంకటరెడ్డి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య ఉద్యమాలలో చురుకుగా పాల్గొని ప్రజల్లో దేశభక్తి భావాలను పెంపొందించడానికి కృషి చేశారని గుర్తుచేశారు.

దేశ స్వేచ్ఛ కోసం అనేక కష్టాలు, జైలు శిక్షలు ఎదుర్కొన్నప్పటికీ వెనుకడుగు వేయకుండా పోరాడిన మహనీయుడని అన్నారు. వారి పోరాట స్ఫూర్తి యువతకు ప్రేరణగా నిలవాలని, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి సిఐ కే.కుమార స్వామి, రిజర్వు ఇన్స్పెక్టర్ ఎన్.గోపాల నాయుడు, డిపిఒ ఎఓ పి.శ్రీనివాసరావు, పలువురు ఎస్ఐలు, ఆర్.ఎస్.ఐ.లు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొని, చిత్ర పటానికి పుష్పాలు సమర్పించి, నివాళులు అర్పించారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్ ,గంజాయి, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

### – ఎస్.ఎఫ్.ఐ, డి.వై.ఎఫ్.ఐ, సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ...మానవహారం

**చోడవరం , మార్చి 23 ( మనం న్యూస్ ) :** స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా సోమవారం చోడవరంలో ఎస్.ఎఫ్.ఐ, డి.వై.ఎఫ్.ఐ, నాయకులు సిఐటియు ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్ , గంజాయి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడుదామని యువతకు పిలుపునిచ్చారు. ఉషోదయ కాలేజీ నుండి కొత్తూరు వరకు ర్యాలీ అనంతరం మానవ హారం నిర్వహించి, విద్యార్థులు, ప్రజలు నాయకులు డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞను చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు ,సుఖదేవుల ప్రాణ త్యాగాలు తో స్వాతంత్రం సిద్ధించుకోవడం జరిగిందని వారి స్ఫూర్తితో దేశంలో పెరిగిపోతున్న డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాల మాఫియాలను అరికట్టడం కోసం విద్యార్థులు, యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. నేడు



డ్రగ్స్ మాఫియాల ఆగడాలు విద్యార్థులను, యువతను బలి పశువులను చేసి,.... తప్పుదోవ పట్టించి గంజాయి మత్తు పదార్థాలకు బానిసలు చేస్తున్నారని అన్నారు. వారి బంగారు భవిష్యత్తును నాశనం చేస్తున్నారని తెలిపారు. అధికారంలో ఉన్న రాజకీయ పార్టీల అండదండలు చూసుకుని మాఫియాలు రెచ్చిపోతున్నారని అన్నారు. అన్ని పార్టీల్లోని డ్రగ్స్, గంజాయి మాఫియాలతో సంబంధం ఉన్న వారిని బహిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం స్తానిక బాలికల వసతి గృహంలో భగత్ సింగ్ , రాజగురు, సుఖ దేవ్ ల వర్ధంతి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గూనూరు వరలక్ష్మి, డివైఎఫ్ఐ నాయకులు ఎస్.వి నాయుడు, దేవుళ్ళు, నాగిరెడ్డి సత్య నారాయణ, విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవుల 95వ వర్ధంతిని సామ్రాజ్యవాద వ్యతిరేక దినంగా పాటిద్దామని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ పిలుపునిచ్చింది. స్థానిక వివేకానంద డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎన్.భాస్కర్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవుల స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, అందరికీ విద్య, వైద్యం, ఉపాధి హక్కుకై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంతోష్ , అర్జున్, పీడీఎస్ఓ జిల్లా నాయకులు పి.రాజేష్, ఎన్. మణికంఠ, పి.మహేష్, నవీన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జనగణన-2027 పై 3 రోజుల పాటు శిక్షణ తరగతులు ప్రారంభం

### జనగణన డిజిటల్ పద్ధతిలో 'హలో యాప్' ద్వారా వివరాల సేకరణ : జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్




**పాడేరు , మార్చి 23 ( మనం న్యూస్ ):** జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 'జనగణన 2027' ఫీల్డ్ ఎన్యూమరేటర్ల శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశాభివృద్ధికి కీలకమైన జనగణన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా అడిగి తెలుసుకోవాలని శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్స్ సమావేశ మందిరంలో ?మూడు రోజుల పాటు శిక్షణలో భాగంగా ఈరోజులు అనగా తేది 23 మర్చి నుండి 25 మర్చి 2026 వరకు మూడు రోజుల పాటు ఈ శిక్షణా కార్యక్రమం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ప్రతి మండలం నుండి ఇద్దరు చొప్పున 11 మండలాలలోని 22 మంది సమర్థులైన ఉపాధ్యాయులకు, పదవ తరగతి పరీక్ష నిర్వహణలో డ్యూటీలు లేని సెకండరీ గ్రేడ్ స్కూల్ అసిస్టెంట్, స్కూల్ అసిస్టెంట్స్ టీచర్స్ ను జిల్లా విద్యాశాఖ వారి ద్వారా ఎంపిక చేసి వీరికి ఫీల్డ్ ట్రైనర్స్ గా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వీరికి మాస్టర్ ట్రైనర్స్ డాక్టర్ జానకిరావు డిగ్రీ కాలేజీ లెక్చరర్ , బి.త్రినాధ రావు సెన్సెస్ అధికారి శిక్షణ ఇస్తారన్నారు. 11 మండలాల నుండి వచ్చిన 22 మంది ఉపాధ్యాయులకుఈ మూడు రోజుల శిక్షణ తీసుకుంటారన్నారు. అనంతరం వీరు మండల స్థాయిలో ఎన్యూమరేటర్లను, సూపర్వైజర్లకు గుర్తించి వారికి ఈ ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జనగణన ?2027 కు సంబంధించి డిజిటల్ సేకరణద్వారా జరుగుతుందన్నారు. ఈసారి జనగణన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో వివరాల సేకరణను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ?హలో యాప్ (ఎవశ్రీశ్రీశీ చాజూజూ): ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు కు క్షేత్రస్థాయిలో సేకరించే సమాచారాన్ని 'హలో యాప్' ద్వారా నమోదు చేయాల్సి ఉంటుందని, దీనివల్ల తప్పులు లేకుండా వేగంగా డేటా సేకరించవచ్చని సూచించారు. శిక్షణ పొందుతున్న ఎన్యూమరేటర్లు సాంకేతిక అంశాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని, ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించడంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమన శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ కె.సాహెత్, ఇన్చార్జి డిఆర్ఓ అంబేద్కర్, కే ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి. నీలకంఠ రావు,జనాభా గణన సెన్సెస్ అధికారి బి త్రినాధరావు, డిగ్రీ కాలేజ్ లెక్చరర్ డాక్టర్ పి జానకిరావు, 11 మండలాలకు సంబంధించిన సెకండ్ గ్రేడ్ స్కూల్ అసిస్టెంట్స్, స్కూల్ అసిస్టెంట్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కష్టపడే వారికే పార్టీలో ప్రాధాన్యత,అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



**అరకులోయ , మార్చి 23 ( మనం న్యూస్ ) :** పార్టీలో కోసం నిరంతరం కష్టపడే కార్యకర్తలకు నిబద్ధత కలిగిన వారికి పార్టీలో ప్రాధాన్యత ఇస్తామని అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం పేర్కొన్నారు. సొంత ప్రయోజనాల కోసం కాకుండా పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజలతో మమేకం అవుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజా వ్యతిరేక పనులను ప్రజల వరకు చేరేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన అరకు పార్లమెంట్ పరిసలకులు చింతలపూడి వెంకటరమణ అరకు నియోజకవర్గ ఇన్చార్జ్ బాణాల శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ కమిటీలు పూర్తిస్థాయిలో నియామకాలు జరిగేలా అందరూ కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అరకు అసెంబ్లీ నియోజకవర్గంలో హ్యాట్రిక్ విజయం అందించి పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డికి మనసు దోచుకున్న కార్యకర్తలుగా మీరంతా స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర గ అరకు మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, మాజీ మంత్రి వర్యులు పసుపులేటి బాలరాజు పాడేరు నియోజకర్గ పార్టీ ఇంచార్జీ సత్యారావు అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షుడు రేగబోయిన స్వామి మండల పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో ముత్యాలమ్మ తల్లి తీర్థ మహోత్సవాలు

- ఏప్రిల్ 14 నుంచి 17 వరకు ఘనంగా నిర్వహణ



**చింతపల్లి, , మార్చి 23 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి గ్రామ దేవత గా ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి తీర్థ మహోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 17 వరకు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రతి ఏటా కొత్త అమావాస్య అనంతరం వచ్చే గంధమావాస్య సందర్భంగా ఈ ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. గిరిజన ప్రాంతంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన పండుగలలో ఒకటిగా ఈ జాతర గుర్తింపు పొందింది. ఈ మహోత్సవాలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. అమ్మవారి కృపతో ఆరోగ్యం, ఐశ్వర్యం,సంతానం వంటి కోర్కెలు నెరవేరుతాయని భక్తులు విశ్వసిస్తున్నారు. గ్రామాన్ని కాపాడే ఆరాధ్య దేవతగా ముత్యాలమ్మ తల్లిని స్థానికులు భక్తిశ్రద్ధలతో పూజిస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి ప్రత్యేక పూజలు, హోమాలు, జాతర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాత్రివేళల్లో ఆలయం వెలుగులతో కళకళలాడుతూ నాలుగు రోజులపాటు భక్తులను ఆకట్టుకోనుంది. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు తాగునీరు, అన్నప్రసాదం, వసతి, పార్కింగ్ వంటి సదుపాయాలు కల్పిస్తున్నారు. భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామ పెద్దల కథనం ప్రకారం, గత కొన్నేళ్ల క్రితం ముత్యాలమ్మ తల్లి చింతపల్లి గ్రామానికి చెందిన సుర్ల వారి ఇంట వెలిసినట్లు విశ్వసిస్తున్నారు. అప్పటి నుంచి సుర్ల వారి కుటుంబ సభ్యులే ఆలయ ధర్మకర్తలుగా బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు.

ముత్యాలమ్మ తల్లి తీర్థ మహోత్సవాల సందర్భంగా చింతపల్లి గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయి, భక్తి, సంప్రదాయం, ఆనందం కలిసిన ఆధ్యాత్మిక వేడుకగా వెలుగొందనుంది.

# సన్యాసిరావు నీకిది తగునా..?

- ఆరిలోవ వాసుల సూటి ప్రశ్న

- ఉచిత హామీలతో యువతకు వల

**ఆనందపురం, మార్చి 23 ( మనం న్యూస్ ) :** జీవీఎంసీ 13వ వార్డు రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీసిన అంశంగా స్థానిక యువతకు ఆట స్థలం హామీలు మారాయి. టీడీపీ వార్డు అధ్యక్షుడు ఏడువాక సన్యాసిరావు యువతకు “మీకు ఎక్కడ కావాలో చెప్పండి… మేము ఏర్పాటు చేస్తాం” అంటూ ఇచ్చిన హామీలపై స్థానికుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే వినాకిల్ సమీపంలో ఎన్నో సంవత్సరాలుగా యువత వినియోగిస్తున్న ఆట స్థలాన్ని ఎంపీ నిధులతో ఇండోర్ స్టేడియంగా మార్చే ప్రక్రియ కొనసాగుతుండగా, దీనివల్ల యువత తమ ఆట స్థలాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వారిని సమాధాన పరచేందుకు వేరే చోట స్థలం కేటాయిస్తామని సన్యాసిరావు హామీ ఇచ్చినట్లు సమాచారం. అయితే ఈ హామీలు స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటు బ్యాంకును కాపాడుకునే ప్రయత్నంగా చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. “ఎకరం కావాలా… రెండెకరాలా” అంటూ భారీ హామీలు ఇస్తున్నప్ప టికీ, వాటి అమలుపై స్పష్టత లేకపోవడం గమనార్హం. ఇక వార్డు రాజకీయాల్లోనూ అసంతృప్తి నెలకొన్నట్లు తెలుస్తోంది. స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు, క్యాడర్‌ను పక్కన పెట్టి ఎక్కడినుంచో వచ్చిన ఏడువాక సన్యాసిరావును వార్డు అధ్యక్షుడిగా నియమించడంపై పార్టీలోనే అసహనం వ్యక్తమవుతున్నట్లు సమాచారం. తూర్పు



నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ఈ నియామకాన్ని చేపట్టిన విధానంపై కూడా ప్రశ్నలు వస్తున్నాయి. మరోవైపు వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన మాజీ కార్పొరేటర్ కెల్లా సునీత పరిస్థితి కూడా చర్చనీయాంశమైంది.

వార్డు అభివృద్ధి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యారనే కారణంతో ఆమెను పక్కన పెట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం యువత మాత్రం స్పష్టమైన డిమాండ్‌ను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు ఉపయోగిస్తున్న ఆట స్థలాన్ని తమకే కేటాయించి, కొత్తగా ఏర్పాటు చేయనున్న స్థలాన్ని ఇండోర్ స్టేడియంకే వినియోగించాలని కోరుతున్నారు. ఇండోర్ స్టేడియంలో సాధారణ యువతకు అవకాశాలు పరిమితంగా ఉంటాయని, ఖర్చులు అధికంగా ఉంటాయని వారు భావిస్తున్నారు. ఈ వ్యవహారం నేపథ్యంలో టీడీపీ క్యాడర్‌లో తీవ్ర అసంతృప్తి, యువతలో అనిశ్చితి నెలకొనగా, ఇచ్చిన హామీల అమలు ఎలా అమలు చేస్తారో వేచిచూడాల్సి ఉంది.

# నాటు సారా అక్రమ తయారీపై ఎక్సైజ్ దాడులు



**చింతపల్లి, , మార్చి 23 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలో నాటు సారా మరియు అక్రమ మద్యం తయారీని అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. మండలంలోని జలగలగెడ్డ గ్రామ శివార్ల అటవీ ప్రాంతంలో ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ సిబ్బంది ఆకస్మిక దాడులు నిర్వహించి నాటు సారా తయారీ యూనిట్లను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా తయారీకి ఉపయోగిస్తున్న పరికరాలు, నిషేధిత మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులను చింతపల్లి ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌కే రహీమ్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుళ్లు ఎన్ రాంబాబు, డి కుమార్, కానిస్టేబుళ్లు డి రవితేజ, జి చంద్రరావు మరియు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించారు. ఇదిలా ఉండగా, నాటు సారా మరియు అక్రమ మద్యం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు లంబసింగి, కొరుబయలు గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో మద్యం వినియోగం వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన చర్యలు, కుటుంబాలపై పడే ప్రభావాల గురించి గ్రామస్థులకు వివరించారు.

# సింహగిరిపై కళ్యాణ కాంతులు ,స్వామివారికి ముత్యాల తలంబ్రాల సమర్పణ

**సింహాచలం, మార్చి 23 ( మనం న్యూస్ ) :** దక్షిణ భారతదేశంలోనే అత్యంత మహిమాన్వితమైన పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న సింహాచల క్షేత్రం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతోంది. ఈ నెల 29 వ తేదీన లోకకల్యాణం కోసం జరగనున్న శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవానికి అంకురార్పణ జరుగుతున్న వేళ, క్షేత్రంలో భక్తి పారవశ్యం నెలకొంది. స్వామివారి కళ్యాణ క్రతువులో అత్యంత ప్రధానమైన ఘట్టం తలంబ్రాల వేడుక. ఈ మహత్తర కార్యానికి కావలసిన ముత్యాలను విజయలక్ష్మి డైమండ్స్ అధినేత శ్రీ వి. శివశంకర్ రాజు మరియు వారి కుటుంబ సభ్యులు (నవరత్న జ్యువెల్ స్క్వేర్, ద్వారకానగర్, విశాఖపట్నం) సోమవారం స్వామివారికి భక్తిపూర్వక కానుకగా సమర్పించారు. శివశంకర్



రాజు గారు తమ కుటుంబ సభ్యులతో కలిసి, ముత్యాల తలంబ్రాలను శిరస్సున ధరించి స్వామివారి బేడా మండపంలో ప్రదక్షిణలు నిర్వహించారు. గోవింద నామస్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. సుమారు 5 కిలోల మేలిరకపు ముత్యాలను ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ జల్లేపల్లి వెంకట్రావు వారికి స్వామివారి కైంకర్యం నిమిత్తం అందజేశారు. అనంతరం ఆలయ వేద పండితులు వారికి వేద మంత్రోచ్చారణలతో ‘ఆశీర్వచనం’ అందజేశారు. ఆలయ అధికారులు వారిని శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. స్వామివారి సేవలో భాగస్వాములైన శివశంకర్ రాజు గారి కుటుంబ సభ్యుల భక్తిని ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ జల్లేపల్లి వెంకట్రావు గారు ప్రత్యేకంగా అభినందించారు. స్వామివారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. సింహగిరి కలియుగ ప్రత్యక్ష దైవం ఆ నృసింహ దేవుని కళ్యాణోత్సవం వీక్షించడం జన్మధన్యమని భక్తులు విశ్వసిస్తారు. ఈ ముత్యాల తలంబ్రాలతో జరగనున్న స్వామివారి కళ్యాణ వేడుకకు భక్తజనకోటిని ఆలయ కార్య నిర్వహణాధికారి వారు ఆహ్వానిస్తున్నారు.

# కూటమి ప్రభుత్వంలో శరవేగంగా రాష్ట్రం అభివృద్ధి



**పాయకరావుపేట, మార్చి 21 ( మనం న్యూస్ ) :** కూటమి ప్రభుత్వంలో శరవేగంగా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శివదత్ మాట్లాడుతూ ... ఆర్సిలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి ఈ నెల 23 న నక్కపల్లి మండలం, చందనాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయనున్నారని, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలను కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పారిశ్రామిక పెట్టుబడుల ఆహ్వానంలో భాగంగా నక్కపల్లిలో దేశంలోనే అతి పెద్దదైన గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అవుతుందని చెప్పారు. మొదటి దశలో రూ.1.35 లక్షల కోట్లు పెట్టుబడులతో 75 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. స్టీల్ ప్లాంట్ రెండు విడతల్లో 5,300 ఎకరాల్లో ఏర్పాటు కానున్నదని, తొలి విడతలో 8.2 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్నారని 2029 నాటికి ఉత్పత్తి ప్రారంభించడానికి కంపెనీ ప్రతినిధులు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన 20 నెలలో 6,28 లక్షల ఉద్యోగాలు కల్పించారని శివదత్ తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొల్లు గోవిందు, కొర్ని బద్రి, బోడపాటి జగదీష్, బర్రె సూర్య, బర్రె నాని, మిర్యాల రమణ పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవన నిర్మాణం భూమి పూజ

**- పాల్గొన్న పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి**

**పార్వతీపురం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి) మార్చి 22 :** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, రాష్ట్ర లోక్ అదాలత్ చైర్మన్ సీహెచ్.మానవేంద్రనాధ్ రాయ్ పోర్ట్ఫోలియో(అడ్మినిస్ట్రేషన్) జస్టిస్ టి. రాజశేఖర్ రావు విజయనగరం జిల్లా, శృంగవరపుకోట పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నూతన భవన నిర్మాణం శంకుస్థాపన కొరకు విచ్చేసిన సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. కోర్టు శంకుస్థాపన భూమి పూజలో పాల్గొన్నారు. కోర్టుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనతో ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించవచ్చునని జిల్లా ఎస్పీ అన్నారు. న్యాయ వ్యవస్థ సమాజంలో న్యాయం, సమానత్వం ప్రజల హక్కులను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన మరియు సమర్థవంతమైన న్యాయసేవలు అందించడానికి ఆధునిక సౌకర్యాలతో కోర్టు భవనం నిర్మించడం చాలా అవసరమని పేర్కొన్నారు. కొత్త కోర్టు భవనం నిర్మాణం పూర్తయ్యిన తర్వాత ప్రజలకు మరింత మెరుగైన న్యాయ సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత, జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి, విజయనగరం జిల్లా ఎస్పీ దామోదర్, ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి కనకలక్ష్మి, జిల్లాలోని వివిధ కోర్టులకు చెందిన న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# భూములు, కాఫీ తోటలకు నష్టపరిహారం ఇవ్వాలి

**- కొర్రుబయలు గ్రామ భూ యజమాను రాళ్ల డిమాండ్**



**చింతపల్లి, మార్చి 23 ( మనం న్యూస్ ) :** చింతపల్లి మండలం కొర్రుబయలు గ్రామం నుంచి జలగలగెడ్డ గ్రామానికి ప్రతిపాదిత రహదారి నిర్మాణం కారణంగా తమ భూములు, కాఫీ తోటలు నష్టపోతున్నాయని, వాటికి తగిన నష్టపరిహారం చెల్లించాలని భూయజమానురాళ్లు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో చింత లక్ష్మి, మేడ అచ్చియ్యమ్మ, కాకర దేవి, పిట్టల రత్నకుమారి, లక్ష్మి తదితరులు, అలాగే చుక్క సింహాచలం మాట్లాడారు. రహదారి నిర్మాణానికి తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, కానీ నిర్మాణం వల్ల నష్టపోతున్న భూములు, కాఫీ మొక్కలకు సరైన పరిహారం అందించాలని వారు కోరారు. నష్టపోయే భూములకు బదులుగా ఇతర ప్రాంతాల్లో భూములు కేటాయించాలని, తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ పథకాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి ఎవరి భూమి ఎంత మేర ప్రభావిత మవుతుందో స్పష్టంగా తెలియజేయాలని కోరారు. తమపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని, ఆ వరకు రహదారి పనులు నిలిపివేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

# అరకు పరిశీలకుడికి ఘన స్వాగతం పలికిన జీకేవీధి వైకాపా నేతలు

**- పార్టీ బలోపేతం పలు అంశాలపై చర్చ**



**గూడెంకొత్తవీధి, మార్చి 23 ( మనం న్యూస్ ) :** పాడేరు కేంద్రంగా వైసీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం సందర్భంగా అరకు పార్లమెంట్ పరిశీలకులు చింతలపూడి వెంకటరామయ్య మొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా జీకేవీధి మండలానికి చెందిన వైసీపీ నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ భేటీలో నాయకులు పరిశీలకుడితో నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులు, గ్రామ స్థాయిలో చేపడుతున్న కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగాచర్చించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, పార్టీ బలోపేతం వంటి అంశాలు చర్చించారు. అరకు పార్లమెంట్ పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలకు ప్రోత్సాహం అందించడం, ప్రజలకు చేరువ కావడం లక్ష్యంగా సమన్వయం తో పని చేయాలని పరిశీలకుడు సూచించారు. ఆయన సూచనలను నాయకులు స్వాగతిస్తూ, మండల స్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత చురుకుగా నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. సమావేశం అనంతరం నాయకులు పరిశీలకుడికి మరొకసారి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీ లోత దేముడు, అల్లూరి జిల్లా క్రిస్టియన్ వింగ్ జిల్లా అధ్యక్షులు వనపరి తిమోతి, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు వనపల రాజేష్, యువజన అధ్యక్షులు లమ్మసింగి రమేష్, జీకేవీధి ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ, దామనపల్లి పంచాయితీ పార్టీ అధ్యక్షులు సాగిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్సెలార్ మిట్టల్ - నిప్పన్ స్టీల్ ప్లాంట్ లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**పాయకరావుపేట, మార్చి 23 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట నియోజకవర్గం, నక్కపల్లి మండలంలో ఏర్పాటు అవుతున్న ఆర్సెలార్ మిట్టల్ - నిప్పన్ స్టీల్ ప్లాంట్ లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పిసిసి జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... నక్కపల్లి మండలంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటును స్వాగతిస్తున్నామన్నారు. పరిశ్రమలు ఏర్పాటుకు ప్రభుత్వం ఎన్నో రకాల రాయితీలు కల్పిస్తున్నదని, రాయితీలు పొందిన పరిశ్రమలు చుట్టుపక్కల ఉన్న గ్రామాల అభివృద్ధి, స్థానికులకు ఉద్యోగ అవకాశాలను పట్టించుకోవటం లేదని విమర్శించారు. ఇప్పటికే ఏర్పాటైన డెక్కన్, హెటెరో పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇచ్చేందుకు పరిశ్రమల యాజమాన్యాలు చర్యలు తీసుకోలేదన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఇక్కడ పరిశ్రమల్లో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిశ్రమలతో పాటు, కొత్తగా ఏర్పాటు అవుతున్న స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్ పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమ యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని, స్థానికులకు పరిశ్రమల్లో ఉద్యోగాలు వచ్చే విధంగా ప్రభుత్వం, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చర్యలు తీసుకోవాలని జగతా శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# అజ్మల్ దుబాయ్

## - బ్రాండ్ అంబాసిడర్‌గా రణవీర్ సింగ్
## - యువర్ అన్ సీన్ పవర్ ప్రచారం ప్రారంభం




**విశాఖపట్నం , మార్చి 23 ( మనం న్యూస్ ) :** అజ్మల్ దుబాయ్ రణవీర్ సింగ్‌ను తన బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించినట్లు ప్రకటించింది. దీనితో పాటు, యువర్ అన్ సీన్ పవర్ అనే తన తాజా ప్రచారాన్ని ప్రారంభిస్తూ ఒక ధైర్యవంతమైన కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. తన తరం యొక్క ప్రముఖ నటుడిగా మరియు అత్యుత్తమ షోమ్యాన్‌గా గుర్తింపు పొందిన రణవీర్ సింగ్, సువాసన ద్వారా వ్యక్తిత్వాన్ని జరుపుకునే బ్రాండ్ తత్వాన్ని అద్భుతంగా ప్రతిబింబిస్తారు. ఈ భాగస్వామ్యం అజ్మల్ యొక్క సంపన్నమైన సుగంధ ద్రవ్య వారసత్వాన్ని, కొత్త తరం ఫ్రాగ్రెన్స్ అభిమానులతో అనుసంధానమయ్యే ఆధునిక స్వరంతో కలిపింది. ఆయన ఖ్యాతికి సరిపోయే స్థాయిలో, ఈ ప్రచారం దేశవ్యాప్తంగా 575కి పైగా పీ వీ ఆర్ స్క్రీన్‌లను ఆక్రమిస్తోంది.యువర్ అన్ సీన్ పవర్ ప్రచారం అజ్మల్ దుబాయ్ యొక్క మూడు ప్రతిష్ఠాత్మక సుగంధాలను ముందుకు తీసుకువస్తుంది, వీటిలో ప్రతి ఒక్కటి ఆధునిక వ్యక్తీకరణలోని ఒక ప్రత్యేక కోణాన్ని ప్రతినిధ్యం వహిస్తుంది. ఆస్ట్రోక్రాట్ అనేది ఓడ్ సువాసనతో కూడిన శ్రద్ధగా రూపొందించిన వుడీ-ఫ్రెష్ పురుష సువాసన, ఇది స్థిరత్వం మరియు లోతును ప్రతిబింబిస్తుంది;ఆరం సమ్మర్ అనేది ఉత్సాహభరితమైన ఫ్రూటీ ఫ్లోరల్ యూనిసెక్స్ సువాసన, ఇది వేడి మరియు సహజమైన ఆకర్షణను వ్యక్తపరుస్తుంది.

# కాఫీ రైతులకు న్యాయం చేయాలి – గిట్టుబాటు ధరలు కల్పించాలి

**- జీకేవీధి జీసీసీ కార్యాలయం ఎదుట భారీ ఆందోళన**

**గూడెంకొత్తవీధి , మార్చి 23 ( మనం న్యూస్ ) :** కాఫీ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఎపెక్స్ కమిటీ నిర్ణయించిన ధర ప్రకారం కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మండలానికి చెందిన కాఫీ రైతులు జీసీసీ కార్యాలయం ఎదుట భారీ ఆందోళన చేపట్టారు. పెట్రోల్ బంక్ నుంచి జీసీసీ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వచ్చిన రైతులు ధర్నా నిర్వహించి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు మాట్లాడుతూ,కాఫీ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఎపెక్స్ కమిటీ కాఫీ కిలోకు రూ.270 ధర నిర్ణయించినప్పటికీ, జీసీసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రైతుల నుంచి సరైన ధరలకు కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. దీంతో రైతులు దళారుల వద్ద తక్కువ ధరకు అమ్మకాలు చేయాల్సి వస్తోందని, కిలోకు రూ.40 నుంచి రూ.50 వరకు నష్టం చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అమలు కాకపోవడం వల్ల గిరిజన ప్రాంతాల కాఫీ రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్, గిరిజన సహకార సంస్థ చైర్మన్ శ్రావణ్ కుమార్ స్పందించి, ఎపెక్స్ కమిటీ నిర్ణయించిన ధరకు కాఫీ కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులపై ఉన్న అప్పులను రద్దు చేసి, వారికి ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు.రైతుల సమస్యలు పరిష్కరించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. తక్షణమే నిర్ణయించిన ధరలకు కాఫీ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు, వండలం బాలయ్య, చంటిబాబు, కాకూరు వెంకటరమణ, బలరాం మూర్తి, కొర్ర భూపతి, విజయప్రసాద్, జనసేన మండల ఉపాధ్యక్షులు బత్తుల మార్క్, వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో కాఫీ రైతులు పాల్గొన్నారు.

# పంచకర్ల ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లిన జనసేన శ్రేణులు

**పెందుర్తి , మార్చి 23 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలం, రాజయ్యపేట వద్ద ప్రముఖ పారిశ్రామిక సంస్థ మిట్టల్ నెలకొల్పుతున్న ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జరిగిన భూమి పూజ కార్యక్రమానికి పెందుర్తి నియోజకవర్గం నుండి జనసేన విశాఖ ఉమ్మడి రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు నాయకత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు భారీగా తరలి వెళ్లారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్యే రమేష్ బాబు భారీ ఎత్తున జన సమీకరణ చేశారు. పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని పది జీవీఎంసీ వార్డులు, మూడు మండలాల నుండి 400కు పైగా వాహనాల్లో నాయకులు కార్యకర్తలు సభావేదిక వద్దకు చేరుకున్నారు. సుజాతనగర్ క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు జండా ఊపి వాహన రాలిని ప్రారంభించారు. అనంతరం పెందుర్తి కూడలి, పినగాడి కూడలి, సబ్బవరం మండల కేంద్రాల మరియు పరవాడ మండలం కేంద్రాల నుండి భారీ సంఖ్యలో జనసైనికుల వాహన శ్రేణి, ర్యాలీలో కలవడంతో అనకాపల్లి– ఆనందపురం జాతీయ రహదారి జనసంద్రంగా మారింది. కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పేర్లతో నినాదాలు చేస్తూ సభా వేదిక చేరేవరకు జనసైనికులు సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ రాజయ్యపేట వద్ద ఏర్పడుతున్న దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియాతో ఉత్తరాంధ్రలో నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న నిజం ఈ ప్లాంట్ ఏర్పాటుతో రుజువైందని స్పష్టం చేశారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా కనీసం 55 వేల మందికి, పరోక్షంగా మరో లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు వెల్లడించారు.ఈ ర్యాలీలో పెందుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు పెందుర్తి పిఏసిఎస్ చైర్మన్లు ఏఎంసీ చైర్మన్లు డైరెక్టర్లు, మండల పార్టీ అధ్యక్షులు సర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు మూడు మండలాల జనసేన పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు భూమి పూజ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు



# నలుగురు జీవితాల్లో అతడు...

**- బ్రెయిన్ డెడ్ అయిన మాధవరావు అవయవాలు దానం**
**- ఘనంగా నివాళులర్పించిన సిపి శంఖ బ్రత బాగ్చి, జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కే రాంబాబు**

**విశాఖపట్నం, మార్చి 23 ( మనం న్యూస్ ) :** ఆ కుటుంబం పెద్దదిక్కు కోల్పోయిన బాధలో కూడా నలుగురు జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశయంతో అవయవ దానం చేసి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారు.. విశాఖ నగరం పెద గంట్యాడ కు చెందిన ధర్మాల మాధవరావు (57) స్టీల్ ప్లాంట్ల లో కాంట్రాక్ట్ ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్నారు.. ఈనెల 20వ తేదీన గాజువాక వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రంగా గాయం కావడంతో నగరంలోని ఎంజీఎం 7 హిల్స్ ఆసుపత్రిలో జాయిన్ చేశారు. తలలో తీవ్ర రక్తస్రావం జరగటంతో రక్షించేందుకు ఆస్పత్రి వైద్య బృందం తీవ్రంగా శ్రమించినప్పటికీ అతడి ఆరోగ్యం క్షీణించటం తో సోమవారం బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్య బృందం ప్రకటించారు.. వైద్య బృందం వారి కుటుంబ సభ్యులకు బంధువులకు అవయవదానం గురించి అవగాహన కల్పించారు. కుటుంబ సభ్యులు అవయవ దానానికి అంగీకారం తెలపడంతో బ్రెయిన్ డెడ్ అయిన అతడు నుంచి నుంచి లీవర్, కిడ్నీ, రెండు కార్నియాలు స్వీకరించారు. జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం సీనియార్టీ లిస్టును అనుసరించి కేటాయించారు. ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపినందుకు గర్వంగా ఉందని అతడి కుటుంబ సభ్యులు తెలిపారు.

**పోలీస్ బ్యాండ్ తో ఘన వీడ్కోలు..**

అవయవ దానం చేసి నలుగురు జీవితాల్లో నూతన వెలుగును నింపిన మాధవరావు మృతదేహానికి పోలీస్ బ్యాండ్ ప్రదర్శించి ఘన వీడ్కోలు పలికారు.. మాధవరావు పార్థివ దేహానికి సిపి శంఖ బ్రత బాగ్చి, జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కే రాంబాబు ఘన నివాళులర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవయవ దానం చేసి ప్రజలకు స్ఫూర్తి నింపిన వారికి ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా వీడ్కోలు పలికే విధంగా జీవో నెంబర్ 95 ను జారీచేసిన ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. అవయవదానానికి ప్రోత్సహించిన వైద్య బృందానికి.. అవయవ దానంకు ముందుకు వచ్చిన అతడి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు..

# మార్చి ఆఖరు నాటికి ఓటర్ల జాబితా మ్యాపింగ్ పూర్తి చేయాలి



**విశాఖపట్టణం, మార్చి 23 ( మనం న్యూస్ ) :** మార్చి నెల ఆఖరు నాటికి జిల్లాలోని ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ నెల నుంచి జన గణన -2027 ప్రక్రియ మొదలవుతుందని, ఈ లోగా ఓటర్ల జాబితాలకు సంబంధించిన పనులను పూర్తి చేసుకోవాలని చెప్పారు. సంబంధిత శాఖల అధికారులు కింది స్థాయి అధికారులతో, సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో అతిపెద్ద షోరూమ్‌ను ప్రారంభించిన మలబార్ గోల్డ్ & డైమండ్స్

**విశాఖపట్నం , మార్చి 23 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నంలో, తమ రిటైల్ కార్యక్రమాలను గణనీయంగా విస్తరిస్తూ, మలబార్ గోల్డ్ & డైమండ్స్ ఈ రోజు విశాఖపట్నం లోని వీఐపీ రోడ్‌లో తమ అతిపెద్ద షోరూమ్‌ను ప్రారంభించింది. ప్రముఖ నటి శృతిహాసన్ ముఖ్యఅతిథిగా హాజరై షోరూమ్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగర వాసులకు విభిన్న తరహా ఆభరణాలు అందుబాటులో ఉండేలా మలబార్ చోరు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ షోరూమ్‌ను మరింత వ్యవస్థీకృతమైన మరియు ఉన్నతమైన రిటైల్ అనుభవాన్ని అందించేలా అభివృద్ధి చేశారు. ఇందులో అధునాతన ఇంటీరియర్స్, మెరుగైన స్పేషియల్ ప్లానింగ్, మరియు సౌకర్యవంతంగా వస్తువులను చూడటానికి, వ్యక్తిగత సేవలను అందించడానికి వీలు కల్పించే లేఅవుట్ ఉన్నాయి. మెరుగైన రీతిలో స్థల ప్రణాళిక, అధునాతన ఇంటీరియర్స్, సౌకర్యవం తమైన రీతిలో ఆభరణాలను వీక్షించే అవకాశం,వ్యక్తిగత సేవలకు తోడ్పడే లేఅవుట్ ఉన్నాయి. మలబార్ గోల్డ్ &డైమండ్స్ యొక్క ప్రపంచ స్థాయి రిటైల్ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించబడిన ఈ షోరూమ్,సాంప్రదాయ, సమకాలీన అభిరుచులను తీరుస్తూ, బంగారం,వజ్రాలు,ప్లాటినం మరియు విలువైన రత్నాలతో కూడిన విస్తృత శ్రేణి ఆభరణాలను ఒకచోట చేర్చింది.

**మలబార్ గోల్డ్‌డడైమండ్స్**

షోరూమ్,పెళ్లికూతురు ఆభరణాలు,ప్రత్యేక సందర్భాలు,





పండుగలు,మరియు రోజువారీ ధరించే ఆభరణాల విభాగాలలో విస్తృత శ్రేణి కలెక్షన్‌ను అందిస్తుంది. ఈ కలెక్షన్లలో వజ్రాలు, అన్ కట్ వజ్రాలు, రత్నాలు, చేతితో తయారు చేసిన బంగారు ఆభరణాలు, మరియు పోల్కీ ఆభరణాలలో ప్రత్యేకమైన డిజైన్లు ఉంటాయి. పనితనం మరియు డిజైన్ అంశాల పరంగా బలమైన పునాదిని నిలుపుకుంటూనే, మారుతున్న వినియోగదారుల అభిరుచులను ప్రతిబింబించేలా వీటిని రూపొందించారు. ఈ షో రూమ్ ప్రారంభోత్సవం పై మలబార్ ఇండియా ఆపరేషన్స్ హెడ్ అషీర్, రిటైల్ విభాగ్ హెడ్ సిరాజ్ మాట్లాడుతూ, “విశాఖపట్నం ఒక ప్రత్యేకమైన మార్కెట్. ఇక్కడ ఆభరణాల కొనుగోలు అనేది బలమైన సంప్రదాయం, డిజైన్, సౌకర్యం,సేవలకు పెరుగుతున్న అంచనాల ద్వారా రూపుదిద్దుకుంటుందన్నారు. నగరం అభివృద్ధి చెందుతున్న కొద్దీ, వినియోగదారులు మరింత విశాలమైన, మెరుగైన,మరియు సులభంగా తిరగగలిగే వాణిజ్య వాతావరణంలో ఎక్కువ ఎంపికలను కోరుకుంటున్నారు. ఈ మార్పుకు ప్రతిస్పందనగా, మేము ఈ షోరూమ్‌ను మార్చాము. ఇది విస్తృత శ్రేణి కలెక్షన్లను, మరింత బలమైన అనుభవాన్ని అందిస్తూనే,మలబార్‌పై వినియోగదారులకు ఉన్న నమ్మకాన్ని నిలుపుకుంటుంది'' అని అన్నారు. ప్రారంభోత్సవంతో పాటు, మలబార్ గోల్డ్ డైమండ్స్ వారి‘బిగ్ బ్రిలియంట్ సేల్’ కూడా కొనసాగుతోంది. ఇది కొత్త షోరూమ్‌ను సందర్శించే వినియోగదారులకు ఆకర్షణీయమైన ఆఫర్లతో కూడిన కొనుగోలు అవకాశాన్ని అందిస్తోంది. ఈ సేల్ కింద,కస్టమర్లు అన్ని బంగారం, అన్‌కట్ మరియు రత్నాల ఆభరణాల తరుగు చార్జీల పై 40% వరకు తగ్గింపు మరియు వజ్రాల విలువపై 30% వరకు తగ్గింపు పొందవచ్చు. పాత బంగారం మార్పిడిపై 0% తగ్గింపు,అదే రోజు చెల్లింపుతో గరిష్ట నగదు విలువకు పాత బంగారాన్ని విక్రయించే అవకాశాలు వంటి అదనపు ప్రయోజనాలతో పాటు,కస్టమర్లు అక్షయ తృతీయ ముందస్తు బుకింగ్‌తో ఉచిత వెండి నాణెం సైతం పొందవచ్చు. ఈ ఆఫర్‌లు నిబంధనలు,షరతులకు లోబడి,మార్చి31, 2026 వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయి.షోరూమ్‌ను సందర్శించే వినియోగదారులు,పారదర్శక ధరలు, ఉత్పత్తి గురించిన పూర్తి వివరాలు, హెచ్ యు ఐ డి అనుకూల బంగారం,సర్టిఫైడ్ వజ్రాలు మరియు దేశవ్యాప్తంగా ఏకరూప బంగారు ధరలను నిర్ధారించే‘వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్’విధానం వంటి మలబార్ గోల్డ్ డైమండ్స్ యొక్క వినియోగదారు-కేంద్రీకృత పద్ధతుల నుండి ప్రయోజనం పొందడం కొనసాగిస్తారు. షోరూమ్ ప్రారంభంతో, మలబార్ గోల్డ్ డైమండ్స్ నాణ్యత, పారదర్శకత సేవలో స్థిరమైన ప్రమాణాలను కొనసాగిస్తూనే, పెరుగుతున్న పట్టణ మార్కెట్ అంచనాలకు అనుగుణంగా తమ రిటైల్ ఫార్మాట్‌ను మార్చుకుంటూ విశాఖపట్నంలో తమ కార్యకలాపాలను మరింత బలోపేతం చేసుకుంటోంది.



# గీత ఉప కులాల సమస్యలపై లోకేష్ కు వినతి



**ఆనందపురం, మార్చి 23 ( మనం న్యూస్ ) :** గీత ఉప కులాల్లో యాత అభివృద్ధి డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రకటించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు యాత సేవా సంఘం ప్రతినిధులు సోమవారం విశాఖలో వినతి పత్రం సమర్పించారు. ఆ వినతి పత్రంలో పేర్కొన్న అంశాలు క్రింది విధంగా ఉన్నాయి. ఉత్తరాంధ్రలో సుమారు ఆరు లక్షల మంది యాత కులస్తులము ఉన్నాము పాయకరావుపేట మొదలుకొని శ్రీకాకుళం లో సగం వరకు ఐదు జిల్లాల్లో సుమారుగా 6 లక్షల మంది యాతకులస్తులమై కల్లుగీత ఈ వృత్తిలో అనేకమైన ఇబ్బందులు పడుతూ వృత్తిని సాగిస్తున్నాము మా యాతకులస్తుల యావన్మంది అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు నూటికి 98 శాతం తెలుగుదేశం పార్టీ కోసమే పనిచేస్తున్నాము గతంలో ఉన్న పార్టీలు కాంగ్రెస్ పార్టీ తర్వాత వచ్చిన వైయస్సార్ పార్టీ లు మాపై దాడులు చేసిన హింసించినప్పటికీ మాపై కేసులు పెట్టినా మా కల్లు గీత వృత్తిని పాడు చేసేందుకు చెట్లు కమ్మలు కొట్టిన తాడి చెట్ల ను వృత్తికి పనికి రాకుండా నరికి వేసిన ఎన్ని ఇబ్బందులు పెట్టిన మేము మాత్రం తెలుగుదేశం పార్టీతోనే కొనసాగుతున్నాము మాకు ఉత్తరాంధ్రలో రాజకీయంగా జడ్పిటిసిలు గాని ఎంపీటీసీలు గానీ సర్పంచులు కానీ ఎమ్మెల్యేలు కానీ ఎమ్మెల్సీలు కానీ ఒక్కడు అంటే ఒక్కడు లేని రాజకీయ ప్రాధాన్యం లేని కులం ఏదైనా ఉంది అంటే అది మా యాతకులం మాత్రమే. ఉత్తరాంధ్రలో ఇప్పటివరకు ఎంపీటీసీ సర్పంచులు పదిమంది మాత్రమే ఉన్నారు రాష్ట్రంలో వెనుకబడిన కులములో ఉన్న మాకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చేసేందుకు మాకు అవకాశం కల్పించాలని అలాగే త్వరలో మా యాత అభివృద్ధి డెవలప్మెంట్ కార్పొరేషన్ త్వరగా ప్రకటించి మా యాత కులం అభివృద్ధి చెందటానికి కూటమి ప్రభుత్వం సహాయపడాలని ఆంధ్రప్రదేశ్ యాత సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంగటి రాము, అంగటి మూర్తి తదితరులు వినతిపత్రం సమర్పించారు.

## ఏపీలో భారీ స్టీల్ పరిశ్రమకు అంకురార్పణ చేశాం : ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ నివాస్ మిట్టల్



**అనకాపల్లి / పాయకరావుపేట , మార్చి 23 ( మనం న్యూస్ ) :** ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమం అనంతరం స్టీల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ నివాస్ మిట్టల్ మాట్లాడుతూ ఏపీలో ఓ భారీ స్థాయి స్టీల్ పరిశ్రమ ఏర్పాటుకు ఇవాళ అంకురార్పణ చేశామన్నారూ. ఈ ఏడాది తర్వాత 20 వార్షికోత్సవం నిర్వహించు కుంటున్న ఆర్సెలార్ మిట్టల్ సంస్థకు ఈ ప్లాంట్ ఓ కలికి తురాయి అవుతుందనీ నేను జన్మించిన నా భారత దేశంలో ఈ స్థాయిలో పెట్టుబడులు పెట్టి ప్రపంచ స్థాయి ప్రమాణాలతో స్టీల్ ప్లాంట్ నిర్మిస్తున్నాం ప్రధాని నరేంద్రమోదీ రూపకల్పన చేసిన ఆత్మనిర్భర్ భారత్ , వికసిత్ భారత్ కార్యక్రమంలో ఇది ఆరంభం మాత్రమే,మౌలిక సదుపాయాలు, ఉత్పత్తి పరిశ్రమలు, రక్షణ రంగ ఉత్పత్తులు ఇలా వేర్వేరు రంగాలకు అవసరమైన స్టీల్ ఉత్పత్తులు తయారవుతాయి,ఏడాదికి 8 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో దేశ అవసరాలకు అనుగుణంగా ఈ ప్లాంట్ నిర్మాణం చేపడుతున్నాం,ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన విజన్ కు అనుగుణంగా పారిశ్రామిక ప్రగతికి ఈ ప్లాంట్ తోడ్పడుతుందని ఆశిస్న?న్నాను పారిశ్రామిక వేత్తల్లో విశ్వాసం నింపేలా ఏపీలోని విధానాలు ఉన్నాయి. ఏపీ ప్రగతి సాధించేందుకు తీసుకున్న నిర్ణయాలు ఈ పరిశ్రమ లక్ష మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి ఉద్యోగాలను కల్పిస్తుంది. అలాగే నైపుణ్యం కూడా కల్పిస్తుందన్నారు. అనకాపల్లి ఈ ప్రాంతానికి ఉపాధి కేంద్రంగా గ్రోత్ ఇంజన్ గా మారుతుంది. మేం తొలి స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఇప్పటికి 50 ఏళ్లు పూర్తి అయ్యాయి.

## ఏపీ ప్రభుత్వ సహకారం అభినందనీయం సంస్థ చైర్మన్ ఆదిత్య మిట్టల్




**అనకాపల్లి / పాయకరావుపేట , మార్చి 23 ( మనం న్యూస్ ):** ఆర్సెలార్ మిట్టల్- నిప్పాన్ స్టీల్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆ సంస్థ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్ పాల్గొని ప్రసంగిస్తూ ఆర్సెలార్ మిట్టల్- నిప్పన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటులో ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం స్పష్టంగా కనిపించిందన్నారు.స్పష్టమైన విధానాలు ఉంటే ఎంత వేగంగా పనులు సాకారం అవుతాయో ఏపీ నిరూపించింది.పారిశ్రామికవేత్తలు, పెట్టుబడులకు ఏపీపై ఉన్న నమ్మకానికి ఈ పరిశ్రమ అతిపెద్ద ఉదాహరణ ఈ పరిశ్రమ ద్వారా లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

ఈ పరిశ్రమ ఏర్పాటుకు సహకరించిన ప్రభుత్వానికి, రైతులకు, ప్రజలకు అందరికీ ధన్యవాదాలు విశాఖలోని ప్లాంట్ నుంచి ముడి ఇనుము ఖనిజ సరఫరా పైప్ లైన్ అనకాపల్లి వరకూ విస్తరిస్తాం ఇక్కడ తయారైన ఉక్కు ఉత్పత్తులు ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేస్తాం. దేశీయ అవసరాలకు సరఫరా చేస్తాం. జాతీయ ఉక్కు విధానంలో భాగంగా జాతీయ లక్ష్యాన్ని చేరుకునేందుకు ఈ ప్లాంట్ కీలకమవుతుంది పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాల కల్పన కు 2 ఎంఓయూలను కూడా కుదుర్చుకున్నాం మెటలర్జికల్ రంగంలో కోర్సుల కోసం ఓ ప్రత్యేక ఇనిస్టిట్యూట్ ను ఏర్పాటు చేయబోతున్నాం నక్కపల్లిలో ఏర్పాటు చేయబోతున్న పరిశ్రమలో ప్రపంచ స్థాయి భద్రతా ప్రమాణాలు ఉంటాయని హామీ ఇస్తున్నానన్నారు.

## బిసివై పార్టీ పాయకరావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంటుగా మఠం శ్రీనివాస్ నియామకం



**పాయకరావుపేట , మార్చి 23 ( మనం న్యూస్ ) :** భారత చైతన్య యువజన పార్టీ పాయకరావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంటుగా మండలంలోని శ్రీరాంపురం గ్రామానికి చెందిన మఠం శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ సీనియర్ నాయకులు, పాయకరావుపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ కొర్ని నాగేంద్ర (నానీ) ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... తనకు పాయకరావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంటుగా బాధ్యతలు అప్పగించి, పదవి కల్పించిన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్, పాయకరావుపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ కొర్ని నాగేంద్ర (నానీ)లకు కృతజ్ఞతలు తెలిపారు. పాయకరావుపేట మండలంలో బిసివై పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని శ్రీనివాస్ తెలిపారు.

# మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాక శుభ పరిణామం : మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతకు నిదర్శనం..ఆయన కృషి అమోఘం..అనిర్వచనీయం
- ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి మార్గాల ద్వారా లక్ష మందికి అవకాశం
- దేశంలోనే అత్యున్నత స్థాయిలో మొట్టమొదటి గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్





**అనకాపల్లి / అమరావతి , మార్చి 23 ( మనం న్యూస్ ):** నవ్యాంధ్రకే తలమానికం అన్న రీతిలో ఉత్తరాంధ్రకే మకుటాయమానం అన్న విధంగా ఇవాళ ఆర్సెల్లార్ మిట్టల్ మరియు నిప్పాన్ స్టీల్ సంయుక్త భాగస్వామ్యంత అనకాపల్లి నియోజకవర్గం, నక్కపల్లి మండలం, రాజయ్యపేటలో గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన చేయడం, ఇందుకు కేంద్ర ఉక్కుశాఖామాత్యులు హెచ్డీ కుమార స్వామి, శ్రీనివాస వర్మ,గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ సారథ్యం వహించడం శుభ పరిణామం అని వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మక ప్రాజెక్టు మారనున్న మిట్టల్ స్టీల్ ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఏడాదికి 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంటు ఏర్పాటుతో లక్ష మందికి ప్రత్యక్ష మరియు పరోక్ష విధానంలో యువతకు ఉపాధి దొరకడంతో సుందర సముద్ర తీరాన ... యువత భవితకు భరోసా దక్కడం ఖాయమని అన్నారు. మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు అనుబంధంగా రూ. 11, 198 కోట్లతో క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటు కావడం, అలానే తద్వారా ఆరువేల ఉద్యోగాలు రావడం అన్నవి ఉత్తరాంధ్ర యువకులకు ఆశాకిరణంగా ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు మారనుందని తెలిపారు.

**ప్రతిష్టాత్మక కంపెనీల రాకకు మార్గం సుగమం**

ఏఎంఎన్ఎస్ ఇండియా రాకతో పరిశ్రమల హబ్ గా విశాఖ రీజియన్ మారనుండడంతో పాటే పెట్టుబడులకు స్వర్గ ధామంగా నవ్యాంధ్ర రూపుదిద్దుకోవడం ఖాయమని, ఇప్పటికే ఇండస్ట్రీస్ కు క్యాపిటల్ సిటీగా ఉన్న విశాఖ నగరికి ఇది ఒక వరం కానుందని అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టు త్వరగా పూర్తయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. ఇప్పటికే విశాఖను ఐటీ హబ్ గా మార్చే క్రమంలో గౌరవ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి అని, గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో పాటే, మరికొన్ని ప్రతిష్టాత్మక కంపెనీల రాకకు మార్గం సుగమం అయిందని అన్నారు.

**చంద్రబాబు దార్శనికతకు నిదర్శనం..ఆయన కృషి అమోఘం..అనిర్వచనీయం**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెట్టుబడులను తీసుకుని రావడంలో నిరంతరం చేస్తున్న కృషి అమోఘం అని కితాబిస్తూ, గతంలో నెలకొన్న ప్రతిష్టంభనకు తెర దించుతూ.. ఆయన చేస్తున్న విధి విధానాల అమలు ఎంతైనా శ్లాఘనీయం అని అన్నారు. ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ ను ప్రథమ స్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు చేస్తున్న ప్రతి ప్రయత్నం ఇవాళ సత్ఫలితాలు ఇస్తూ, పోటీ ప్రపంచాన నవ్యాంధ్రను అగ్రగామిగా నిలుపుతున్నాయని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధే కాకుండా సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారని, అందుకు తగ్గ ఆలోచనలు, అందుకు తగ్గ కార్యాచరణలు వేగవంతం చేయడంతో ఆయన ఎప్పటికప్పుడు సత్ఫలితాలు అందుకుంటున్నారని కితాబు ఇచ్చారు.

**ప్రగతి దిశగా పరుగులు.. వేగం వేగంగా అభివృద్ధి**

రాష్ట్రాన్ని ప్రగతి దిశగా పరుగులు తీయించడంలో ముఖ్యంగా మౌలిక వసతుల కల్పన వృద్ధి, అలానే పారిశ్రామిక వేత్తలకు సింగిల్ విండో విధానం ద్వారా అనుమతుల జారీ, అలానే భూ సేకరణలో పారదర్శకతకు పట్టం కట్టే వైనం ఇవన్నీ ఇవాళ పెట్టుబడుల ఆకర్షణకు ఉపయోగపడుతున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. ముఖ్యంగా తీర ప్రాంత అభివృద్ధి వికాసం అన్నవి ధ్యేయంగా ఇవాళ దేశ ప్రగతిలో భాగంగా బ్లూ ఎకానమి (సముద్ర తీర ప్రాంత ఆధారిత ఆర్థిక లావాదేవీలతో కూడిన వ్యవస్థ) ని పెంపొందించే దిశగా ముఖ్యమంత్రి వేగంవేగంగా అడుగులు వేస్తున్నారని, ఇదెంతో శుభ పరిణామం అని ఆనందం వ్యక్తం చేశారు.

**700 రకాలకు పైగా ఉక్కు ఉత్పత్తులు తయారు చేసే అవకాశం**

దేశంలోనే అగ్రగామి సంస్థలు మన రాష్ట్రం వైపు ఇవాళ చూస్తున్నాయని, ఇందుకు పారిశ్రామిక రంగంకు ప్రభుత్వం ఇస్తున్న ఊతం, ఆకర్షణీయం అయిన రాయితీలు కారణంగా నిలుస్తున్నాయని తాను భావిస్తున్నానని చెప్పారు. మిత్తల్ స్టీల్ కంపెనీ ఏర్పాటు, వికాసం అన్నవి రాష్ట్ర పురోగతికి కారణం కావడమే కాకుండా అనుబంధ రంగాల వృద్ధికి ఎంతో తోడ్పాటు అందించనుందని ఏడాది 8.2 ఎంటీపీఏ (మిలియన్ టన్స్ పెర్ యానమ్) ఉత్పత్తే లక్ష్యంగా పనిచేయడంతో ఇక్కడి ఆర్థిక వృద్ధి బాగుంటుందని తాను భావిస్తున్నానని అన్నారు. దేశానికే గర్వకారణంగా నిలిచే ఈ పరిశ్రమ రాక కారణంగా 700 రకాలకు పైగా ఉక్కు ఉత్పత్తులు తయారు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. నేను నిర్మిస్తాను..భారత్ నిర్మాణం అవుతుంది..అనే నినాదంతో ఈ కంపెనీ ఏర్పాటు.. శంకుస్థాపన.. నిర్మాణ గతి అన్నవి మరో చరిత్రకు నాంది అని తెలిపారు. తొలుత కంపెనీ సారథులు లక్ష్మీ నారాయణ మిత్తల్, ఆదిత్య మిత్తల్ తో మంత్రి అచ్చెన్నాయుడు సమావేశం అయ్యారు. ఈ ప్రతినిధుల సమావేశంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు.